


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 118 | కర్నూలు | శనివారం 24 మే 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## ఆర్గానిక్ ఉత్పత్తులకు కొత్త ప్రపంచం..



న్యూఢిల్లీ, మే 23:(శ్రీచక్ర) దేశంలోని ఈశాన్య రాష్ట్రాలకు ఓ వైవిధ్యం ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ వైవిధ్యమే ఈశాన్య రాష్ట్రాలకు బలమని ఆయన స్పష్టం చేశారు. భారతదేశమే ఒక వైవిధ్యభరితమైన దేశమని, అలాంటి దేశంలో ఈశాన్య రాష్ట్రాల ప్రాంతం అత్యంత వైవిధ్యభరితమైన భాగమని అభివర్ణించారు. శుక్రవారం న్యూఢిల్లీలో రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈశాన్య రాష్ట్రాల వైవిధ్యానికి వాణిజ్యం నుంచి సంప్రదాయం వరకు, వస్త్ర రంగం నుంచి పర్యాటకం వరకూ బలాన్ని ఇస్తుందన్నారు. టీ, వెదురు ఉత్పత్తులు, సహజ వాయువు, క్రీడలు, నైపుణ్యానికి ఈశాన్య రాష్ట్రాలు పర్యాయ పదమని చెప్పుకొచ్చారు. ఇక ఆర్గానిక్ ఉత్పత్తులకు సైతం ఈ రాష్ట్రాలు కొత్త ప్రపంచమని కీర్తించారు. అలాగే దేశానికి ఈశాన్య ప్రాంతం శక్తి కేంద్రమన్నారు. కానీ తమకు మాత్రం ఈ రాష్ట్రాలు అష్టలక్ష్ములతో సమానమని ఆయన అభివర్ణించారు. ఈస్ట్ అంటే దిశ మాత్రమే కాదని.. ఇయా.. అంటే ఎంపావర్ (సాధికారత), యాక్ట్ (చర్య), స్ట్రెంథెన్ (బలోపేతం), పరివర్తన ( ట్రాన్స్‌ఫారమ్) అంటూ ప్రధాని మోదీ వివరించారు. గతంలో ఈశాన్య రాష్ట్రమంటే.. సరిహద్దు ప్రాంతంగా మాత్రమే అంతా భావించేవారని గుర్తు చేశారు. కానీ ఆయా రాష్ట్రాలు నేడు అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్నాయన్నారు. మెరుగైన మౌలిక సదుపాయాలు.. పర్యాటక రంగాన్ని ఆకర్షణీయంగా చేస్తాయన్నారు. అంతేకాకుండా అవి పెట్టుబడి దారులకు మరింత విశ్వాసాన్ని అందిస్తాయని చెప్పారు. ఈశాన్యంలో తాము మౌలిక సదుపాయాల విప్లవాన్ని ప్రారంభించామని.. అది ప్రస్తుతం అవకాశాల భూమిగా మారుతోందని చెప్పారు.

# కేంద్రమంత్రులతో సిఎం చంద్రబాబు వరుస భేటీలు



**జితేంద్ర సింగ్‌తో భేటీ..అంతరిక్ష తయారీ ఆవిష్కరణపై చర్చ**
**రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి ప్రతిపాదనలు సమర్పణ**
**సిఆర్ పాటిల్‌తో భేటీలో బనకచర్లపై ప్రత్యేకంగా చర్చ**
**గోదావరి మిగులు జలాలు వాడుకోవడమే ప్రధాన లక్ష్యమని వెల్లడి**



న్యూఢిల్లీ,మే 23((శ్రీచక్ర) : హస్తిన పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతున్నారు. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ, భూ విజ్ఞాన శాఖల మంత్రి జితేంద్ర సింగ్‌తో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అంతరిక్ష తయారీ, ఆవిష్కరణలకు కీలక కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు కోరుతూ ఒక సమగ్ర ప్రతిపాదనను సీఎం సమర్పించారు. ఈ ప్రతిపాదనలో రాష్ట్ర మద్దతుతో రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి సంబంధించిన వివరాలున్నాయి. వీటిలో ఒకటి ఇస్రో షార్ అంతరిక్ష కేంద్రం సమీపంలో, మరొకటి లేపాక్షి వద్ద ఉంటాయి. ఉపగ్రహాల ఉత్పత్తి, ప్రయోగ వాహనాల అభివృద్ధి, పరిశ్రమల సహకారానికి ఇవి సమగ్ర కేంద్రాలుగా ఉపయోగపడనున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అంతరిక్ష సాంకేతికత సలహాదారుగా ఇస్రో మాజీ ఛైర్మన్ డా.ఎస్. సోమనాథ్ నియామకం గురించి కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా తెలియజేశారు. ఆయన మార్గదర్శకత్వంలో అంతర్జాతీయంగా పోటీపడే అంతరిక్ష ఎకోసిస్టంను నిర్మించడంలో రాష్ట్ర ప్రయత్నాలకు ఈ నియామకం దిశానిర్దేశర చేస్తుందని వివరించారు. వ్యూహాత్మక స్థానం, పారిశ్రామిక బలం, భవిష్యత్తుకు సిద్ధమైన మౌలిక సదుపాయాలతో, భారతదేశ అంతరిక్ష రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. కేంద్రం ఈ విప్లవాత్మక మార్పులను గుర్తించి, తగిన విధంగా భాగస్వామ్యం కల్పిస్తుందనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు. అంతకుముందు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను సీఎం కలిశారు. ఈ సమావేశంలో పోలవరం – బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టు ప్రతిపాదనను సమర్పించారు. గోదావరి వరద నీటిని ఏపీలోని కరువు పీడిత ప్రాంతాలకు మళ్లించడమే ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు లక్ష్యం. జల్ జీవన్, బ్లూ రివల్యూషన్, మేక్ ఇన్ ఇండియా వంటి జాతీయ మిషన్ల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత దిగువ రాష్ట్రంగా మిగులు జలాలపై ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కును కూడా ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు. పోలవరం-బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టుకు సంబంధించిన వివరాల డీపీఆర్ త్వరలో సమర్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పనులను త్వరగా ముందుకు తీసుకెళ్లడానికి తక్షణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని సీఎం చంద్రబాబు అభ్యర్థించారు. శుక్రవారం ఉదయం కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం సమావేశమై... ఏపీలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు సహకారంపై చర్చించారు. పీఎం సూర్యఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు సోలార్ రూఫ్ టాప్ కేటాయింపులు ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. కేంద్రం సహకరిస్తే పునరుద్పాదన ఇంధన వినియోగంలో ఏపీ.. భవిష్యత్‌లో దేశానికి మార్గనిర్దేశం చేయగలదని అన్నారు. ఆపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ– అయిన సీఎం చంద్రబాబు.. ఏపీలో వ్యూహాత్మక రక్షణ, ఏరో స్పేస్ ప్రాజెక్టులపై చర్చించారు. సిఎం వెంట కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, చందరశేఖర్, ఎంపి లావు కృష్ణదేవరాయలు తదితరులు ఉన్నారు.

# ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు



**బిసిలకు పదివే సబ్సిడీ అందించాలని వినతి**
**క్లీన్ ఎనర్జీకి సహకరించాలని కేంద్రమంత్రికి వినతి**
**కేంద్రమంత్రి జోషితో చర్చించిన చంద్రబాబు**
**ట్విట్టర్ ద్వారా వివరాలు వెల్లడించిన సిఎం**

న్యూఢిల్లీ,మే 23(శ్రీచక్ర) :ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. కేంద్రమంత్రులతో సీఎం వరుసగా భేటీలు అవుతున్నారు. శుక్రవారం ఉదయం న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సమావేశంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశం సంతృప్తిని ఇచ్చిందన్నారు. పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలి యోజన రూఫ్ టాప్ సోలార్ కెపాసిటీ– అలోకేషన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు అనుమతి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. 20 లక్షల ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు లక్ష్యాన్ని సాధించేందుకు సహకరించాలని కోరామన్నారు. ప్రతి నియోజకవర్గంలో బీసీలకు పదివేల రూపాయల వరకూ సబ్సిడీతో సోలార్ రూఫ్ టాప్‌లో సోలార్ ప్యానల్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు– వెల్లడించామని చెప్పారు. కేంద్ర సహకారంతో విద్యుత్తు ధరలు తగ్గించడంతో పాటు– క్లీన్ ఎనర్జీకి తమ వంతు సహకారం అందిస్తామని వెల్లడించినట్లు– చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా.. ఉదయం కేంద్రమంత్రి ప్రహాద్ జోషిని సీఎం చంద్రబాబు కలిశారు. ఈ సందర్భంగా పీఎం సూర్య ఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు రూఫ్‌టాప్ సోలార్ కేటాయింపులు ఇవ్వాలని సీఎం కోరారు. హరిత ఇంధనాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్య కేటాయింపుల కోసం ఓ ప్రతిపాదనను సమర్పించారు. 2025 జనవరిలో ఏపీడిస్కంలు సమర్పించిన ప్రతిపాదనకు త్వరితగతిన ఆమోదం తెలపాలని కేంద్రాన్ని కోరారు. ఈ ప్రతిపాదన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు ఉచిత రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌లు లభిస్తాయని. అలాగే బీసీ గృహాలకు కిలోవాట్‌కు రూ.10,000 చొప్పున 2 కిలోవాట్ల వరకు అమర్చుకునేలా సబ్సిడీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాష్ట్ర క్లీన్ ఎనర్జీ పాలసీ 2024–29 లో భాగంగా అదనంగా 72.6 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని, ఇందులో 40 గిగావాట్ల సౌరశక్తిని లక్ష్యంగా పెట్టు–కుందని.. ఇది సామాన్యులకు కూడా సౌరశక్తిని అందుబాటు–లోకి తీసుకు వస్తుందన్నారు. ప్రతిపాదిత యుటిలిటీ– నేతృత్వంలోని రూఫ్‌టాప్ మోడల్ ఏపీ విద్యుత్ కొనుగోలు వ్యయాలను తగ్గించడంతో పాటు–, బలహీన వర్గాలకు సాధికారత కల్పిస్తుందని, ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తుందన్నారు. కేంద్రం సహకరిస్తే ఆంధప్రదేశ్ పునరుత్పాదక ఇంధన వినియోగంలో దేశానికి మున్ముందు మార్గనిర్దేశర చేయగలదని, ఒక బెంచ్‌మార్క్‌ను నెలకొల్పుతుందని సీఎం చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు.

## మునిగిపోతున్న నావ..వైకాపా

**ఢిల్లీ కన్నా ఎపి లిక్కర్ స్కామ్ పెద్దతి**
**మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు**

భీమవరం,మే 23(శ్రీచక్ర) : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ.. వచ్చే ఎన్నికలలో ఆ పార్టీకి ఆరు సీట్లు– కూడా రావన్న భయం వైసీపీ నేతలకు పట్టుకుందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు కంటే ఏపీ లిక్కర్స్ స్కాం కేసు చాలా పెద్దదని ఆరోపించారు..




మభ్యపెట్టడం మాయ చేయడం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నైజమని దుయ్యబట్టారు.. రైతులు, వ్యవసాయం గురించి మాట్లాడే హక్కు వైసీపీకి లేదని మండిపడ్డారు. ఇరిగేషన్ వ్యవస్థ ను భ్రష్టు పట్టించిన చరిత్ర వైసీపీదే అన్నారు.. త్వరలో గోదావరి జిల్లాలో ఇరిగేషన్ వ్యవస్థను ఆధునికరిస్తామని వెల్లడించారు.. రాడార్ తో సర్వే చేసి డీపీఆర్ రిపోర్టులు సిద్ధం చేస్తున్నాం.. కూటమి ప్రభుత్వం రైతుల పక్ష పాత ప్రభుత్వం ధాన్యం కొని 48 గంటల్లో రైతులు ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నాం అన్నారు.. నరసాపురం మండలం సరిపల్లి గ్రామంలో డ్రైన్ తవ్వక పనులకు శంకుస్థాపన చేసిన ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను వెల్లడిస్తూ.. గత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు..

## ఆస్తుల పంపకంపై నాదెండ్లతో ఉత్తమ్ చర్చలు

**పౌరసరఫరాల భవనం తెలంగాణకు అప్పగింత**
**వివాదాలు లేకుండా చర్చించుకోవాలని నిర్ణయం**

విజయవాడ,మే 23((శ్రీచక్ర) నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలోనే ఉమ్మడి ఏపీలో తెలంగాణ బిల్లు పాస్ అయిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆ క్రెడిట్ అప్పటి స్పీకర్‌గా నాదెండ్లకు ఇవ్వాలన్నారు. ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. ఇరు రాష్ట్రాల విధానాలు, బెటర్ టెక్నాలజీ గురించి చర్చించినట్లు తెలిపారు. కాకినాడ పోర్ట్ నుంచి రైస్ ఎక్స్ పోర్ట్ చేస్తున్నామని.. ఇల్లీగల్ రైస్ కట్టడి గురించి మాట్లాడినట్లు చెప్పారు. ఆస్తుల బదలాయింపు గురించి మాట్లాడుకున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర విభజనలో సివిల్ స్లపై సగం బిల్డింగ్ ఏపీకి వెళ్ళిందని.. రెసిడెంట్స్ ప్లాట్ 16 పంజాగుట్టలో ఉన్నాయి. తెలంగాణకే రాబోతున్నాయని స్పష్టం చేశారు. తెలంగాణ సివిల్ స్లపై ఆఫీస్ బిల్డింగ్ ఇరుగ్గా ఉందని.. బయట మీటింగ్ లు పెట్టాల్సి వస్తోందన్నారు. ఫుడ్ రిలేటెడ్ డిపార్ట్ మెంట్ లు ఇక్కడే ఉండాలని ఈ ఏపీ బిల్డింగ్ అడిగినట్లు తెలిపారు. జూన్ 1 నుంచి పూర్తి బిల్డింగ్ మనకు అప్పగిస్తున్నారని స్పష్టం చేశారు. సివిల్ స్లపై ఆస్తులపై చర్చలు జరిగాయని.. కార్పొరేషన్ కు ఉన్న ఆస్తుల బదిలీ మీద మాట్లాడుతున్నట్లు– వెల్లడించారు. అనంతరం ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడారు. ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉండాలని... ఎవ్వరూ సమస్యలు ఎదుర్కోవద్దని.. ప్రజలకు మేలు చెయ్యాలని మా ఉద్దేశం. వీలైనంత త్వరగా మంచి వాతావరణంలో కలిసి ముందుకు వెళ్లాలని నిర్ణయం. 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఏపీ సివిల్ స్లపై భవన్ ను పూర్తిగా తెలంగాణకు అప్పగిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో అమల్లో ఉన్న టెక్నాలజి మార్పులను మేము అందుకుంటాం. తెలంగాణలో కొన్ని అద్భుతమైన సంస్కరణలు చేశారు.

# మళ్లీ జడలు విప్పుతున్న కరోనా



**ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కేసుల నమోదు**
**అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక**

విజయవాడ/హైదరాబాద్,మే 23(శ్రీచక్ర) : యావత్ ప్రపంచాన్నీ వైరస్‌తో వణికించిన కరోనా మహమ్మారి మళ్లీ జడలు విప్పుతోన్న సూచనలు కనిపిస్తున్నాయి. దేశంలో గత నాలుగు రోజులుగా అక్కడక్కడా కరోనా మాట వినిపిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. అయితే, తాజాగా తెలంగాణలో కరోనా కేసు నమోదు నమోదైంది. హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఒక డాక్టర్‌కు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపోతే కడపలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయ్యింది. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన 75 ఏళ్ల మహిళ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం కడప రిమ్స్‌లో చేరింది. వృద్ధురాలికి తీవ్ర జ్వరం ఉండటంతో అనుమానించిన వైద్యులు గత రాత్రి కరోనా పరీక్షలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమెకు కరోనా సోకినట్లు– రిమ్స్ వైద్యులు తేల్చారు. వృద్ధురాలికి వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఇక కడప జిల్లాలో మరోసారి మొదటిగా ఒక కరోనా కేసు వెలుగులోకి రావడంతో జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నిన్న విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఏపీలో ఇప్పటి వరకు రెండు కరోనా కేసులు నమోదు అయ్యాయి. విశాఖలో వివాహితకు కరోనా పాజిటివ్ అని తేలింది. మద్దెలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
శనివారం 24 మే 2025

# సంపాదకీయం

## చిన్న గల్లీలు...పెద్ద ప్రమాదాలు !

వేసవి అనగానే ఎక్కడో ఒకచోట పెద్ద అగ్నిప్రమాదం అన్నది చూస్తూనే ఉన్నాం. గత నాలుగైదేళ్ల అనుభవాలు చూస్తే, అగ్నిప్రమాదాలు జరగడం సర్వసాధారణంగా మారింది. అప్పటికప్పుడు సహాయక చర్యలు తీసుకోవడం మినహా పెద్దగా ముందస్తు చర్యలు శూన్యం. ఇకపోతే ప్రమాదాలు మానవ తప్పిదాలే అన్నది తెలుసుకోవాలి. ఇందులో ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టలేం. కాకపోతే ప్రమాదాలకు కారణాలను వెతికి నివారణ చర్యలు సూచించాల్సింది ప్రభుత్వమే. నిబంధనల ఉల్లంఘనలు, మౌలిక లోపాలు, భద్రత పట్ల నిర్లక్ష్యం వంటి పలు అంశాల పర్యవసానమే ప్రమాదాలకు కారణమని గుర్తించాలి. ఈ విపత్తుల విష వలయం నుండి బయటపడాలంటే, మన నగరాలు ఎందుకు అగ్నికి ఆహుతవుతున్నాయో సమగ్రంగా విశ్లేషించి, భవనాలను నిర్మించే, నియంత్రించే, నివసించే విధానంలో సమూల మార్పులు తీసుకురావాలి. అయితే ఎక్కువ ప్రమాదాలు చెత్తా చెదారం, పాతభవనాలు, గ్యాస్ పేలుళ్లు, ప్లాస్టిక్ సామాన్య గోడౌన్లలోనే జరుగుతున్నాయి. దీనికి కేవలం ప్రజల నిర్లక్ష్యంగానే చూడాలి. హైదరాబాద్ గుల్జార్ హౌజ్‌లో ఇటీవల సంభవించిన ఘోర అగ్ని ప్రమాదం, ఎనిమిది మంది చిన్నారులతో సహా పదిహేడు నిండు ప్రాణాలను బలిగొంది. ఇది కేవలం వారి తప్పిదవే కారణమని తెలుసుకోవాలి. ప్రమాదం జరిగినప్పుప్పుడు అగ్నిమాపక సిబ్బంది వెళ్లడానికి కూడా వీలులేని ఇరుకు మెట్లను చూడవచ్చు. వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాలు అగ్ని ప్రమాదాలకు కేంద్రాలుగా ఎలా మారుతున్నాయో ఈ దుర్ఘటన మరోసారి స్పష్టం చేసింది. వ్యవస్థీకృత లోపాలు, మౌలిక సదుపాయాల కొరత, సమిష్టి బాధ్యతలో ఉన్న వైఫల్యాల కారణంగా పదే పదే ప్రమాదాలు సంభవిస్తున్నాయనడానికి ఇది నిదర్శనం. ఇలాంటి ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరిగినా, ఇందులో పొరపాట్లు కూడా ఇమిడి ఉన్నాయి. ప్రమాదం జరిగినప్పుడు వెళ్లడానికి వీలు లేనంత ఇరుకుగా మెట్ల మార్గాలు ఉంటున్నాయి. వీటిపై మళ్లీ పై అంతస్థులు అనధికారికంగా నిర్మిస్తున్నారు. ఇలాంటివి నిరోధించే వీలుంది. ఇలాంటి భవనాలను గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవచ్చు. నిప్పు రవ్వలు మంటలు చెలరేగడానికి ముఖ్య కారణాలు చూస్తే నివసిస్తున్న వారి నిర్లక్ష్యం కనిపిస్తుంది. భవనాల్లో ఎప్పుడో వేసిన విద్యుత్ తీగలు వేలాడుతుంటాయి. నాసిరకం విద్యుత్ వైరింగ్, నిర్వహణ సరిగా లేని పాత వ్యవస్థలు, వాటిపై అధిక లోడు పడేలా ఎసిలు, ఫ్రిజ్‌లు, ఇతర గృహోపకరణాలు ఉపయోగించడం చూడవచ్చు. తాత్కాలిక మరమ్మతులతో షార్ట్ సర్క్యూట్లు, వైరింగ్ కాలిపోవడానికి ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. ముఖ్యంగా పురాతన భవనాలలో, నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన నిర్మాణాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంటోంది. ఇది నివాస, వాణిజ్య స్థలాలను క్షణంలో అంటుకునే పదార్థాలుగా మారుస్తుంది. వంట గ్యాస్ సిలిండర్ల లీకేజీలు, లోపభూయిష్టమైన రెగ్యులేటర్లు, గ్యాస్ పైప్‌లైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే పెయింట్లు, రసాయనాలు, ప్లాస్టిక్ వంటి వాటిని అజాగ్రత్తగా నిల్వ చేయడంతో పాటు మనుషుల నిర్లక్ష్యం కూడా ఇటువంటి ప్రమాదాలకు తోడవుతున్నాయి. అజాగ్రత్తగా వదిలేసిన సిగరెట్లు, వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సరిగా పర్యవేక్షించకుండా హీటింగ్ పరికరాలు వాడటం వంటివి చిన్నగా మొదలై పెద్ద విపత్తులుగా రూపాంతరం చెందుతాయి. కనీస భద్రతా వ్యవస్థలు లేని ప్రదేశాలలో ఈ లోపాలు ప్రాణాంతకంగా మారతాయి. ప్రధానంగా లోడును పట్టించుకోకుండా ఉపయోగించే విద్యుత్ కారణంగా వైర్లు తగలబడి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. పాతబస్తీ లాంటి చోట వాణిజ్య, నివాస స్థలాలు పక్కపక్కనే ఉండటం, ఒకే భవనాన్ని వివిధ అవసరాలకు వినియోగించడం అగ్ని ప్రమాదాలకు కారణంగా చూడాలి. హైదరాబాద్ పాతబస్తీ తిరిగి చూస్తే...ఇరుకైన వీధులు, ఒకదానికొకటి ఆనుకుని ఉండే భవనాలతో అస్తవ్యస్థంగా ఉంటాయి. ఇక్కడ గల్లీలు కూడా ఇరుకుగా ఉండి రాకపోకలకు ప్రతిబంధకంగా ఉన్నాయి. దీనికితోడు దొంగకరెంట్ వాడకం కూడా ఎక్కువే. ఓవర్‌లోడ్ అయిన ఎలక్ట్రికల్ సాకెట్లు, అడ్డంగా ఉన్న మెట్ల మార్గాలు వంటి చిన్న చిన్న భద్రతా లోపాలను ఒక పెద్ద ప్రమాదం జరిగే వరకు పట్టించుకోని ధోరణి ఎక్కువగా ఉంటుంది. ఇవన్నీ సవరించాల్సి ఉంది. ఇలాంటి వీధుల్లో ఆధునిక అగ్నిమాపక వాహనాలు, రెస్క్యూ పరికరాలు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి, పనిచేయడానికి అనువుగా ఉండడం లేదు. దీంతో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సకాలంలో వాహనాలు చేరుకున్నా..గల్లీల్లో వెళ్లలేక పోవడంతో అవి పెద్ద ప్రమాదాలుగా మారుతున్నాయి. మంటలను నియంత్రించ లేక పోతున్నారు. అక్రమ నిర్మాణాలతో పాటు ఆక్రమణలు కూడా పాతబస్తీలో ఎక్కువే. ప్రమాదాలు జరిగితే ప్రాణాలను కాపాడే అవకాశాలను తక్కువేనని గుల్జార్ హౌజ్ ప్రమాదం గుర్తు చేసింది. ఎందుకంటే అక్కడ ఇరుకైన భవనంలో ఈ ప్రమాదం జరిగింది. కేవలం పొగతో ఊపిరాడ్ సగం జనం చచ్చారు. ప్రజలు తమకున్న చిన్న ఇంటిపై మరో అంతస్తు నిర్మించుకుంటున్నారు.

## మే 25న జిల్లా కలెక్టరేటు క్రీడా మైదానంలో 500 మంది వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, పట్టణ, ప్రముఖులు, విద్యార్థిని, విద్యార్థులతో యోగ ప్రాక్టీస్ సెషన్ నిర్వహణ..

**జూన్ 19వ తేదీన స్థానిక డియన్ ఆర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో 5 వేల మందితో భారీ యోగా ప్రాక్టీసు కార్యక్రమానికి శ్రీకారం**

**జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి యోగాంధ్ర 2025పై గ్రామ, మండల,జిల్లా స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి ...**





భీమవరం మే 23( శ్రీ చక్ర) 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 వ తేదీన జరిగే కార్యక్రమం విజయవంతంపై సంబంధిత అధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు టి రాహుల్ కుమార్ రెడ్డి శుక్రవారంజిల్లా కలెక్టరేటు వశిష్ఠ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో యోగాంధ్ర 2025 మాసోత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులకు జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ యోగా దినోత్సవానికి మూడు రోజులు ముందుగా జూన్ 19వ తేదీన స్థానిక డియన్ ఆర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో 5 వేల మందితో భారీ యోగా ప్రాక్టీసు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులను హాజరు అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అలాగే 25వ తేదీ ఆదివారం జిల్లా కలెక్టరేటు క్రీడా మైదానంలో 500 మంది వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, పట్టణ, ప్రముఖులు, విద్యార్థిని, విద్యార్థులతో యోగ ప్రాక్టీస్ సెషన్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జూన్ 21 తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని జిల్లాలో విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. జూన్ 21 తేదీన విశాఖపట్నం రామకృష్ణ బీచ్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మన జిల్లాలోని గ్రామాలు, మండలాలు, జిల్లా స్థాయి వరకూ జరిగే యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు అయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో ఫిజికల్ డైరెక్టర్లు, పిఇటి లు, యోగా టీచర్లు యోగ క్లాసులకు ట్రైనర్సు గా ఉండాలని, యోగా సర్టిఫికెట్లు ఉన్నవారు మాస్టర్స్ ట్రైనర్సుగా శిక్షణ ఇవ్వాలని అన్నారు. జిల్లాకు 400 నుండి 500 వరకు ట్రైనర్సు కావాలని, వీటిలో మాస్టర్స్ ట్రైనర్సు 100 మంది దాకా అవసరం ఉంటుందని అన్నారు. వీరితో పాటు అవసరమైతే సచివాలయం సిబ్బందికి శిక్షణ ఇచ్చి యోగ శిక్షణ కార్యక్రమాలకు వినియోగించాలని అన్నారు. గ్రామ, మండల, జిల్లా యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన పెంపొందించాలని అన్నారు. దీనికోసం గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యోగ అవగాహన పోటీలు వ్యాచరచన, పోస్టర్లు, పెయింటింగు, క్విజ్, పాటలు, సూర్య నమస్కారాలు తదితర 13 రకాలు అవగాహన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, ప్రశంశా పత్రాలు అందజేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు, విద్యా, సచివాలయ, టూరిజం, క్రీడా,ఆయూష్ తదితర ప్రముఖ శాఖల కీలక భాగస్వామ్యం ఉంటుందని వెల్లడించారు. అందుకోసం ప్రత్యేక వెబ్ సైట్, యాప్ రూపొందించి అందుబాటులోకి తీసుకువచ్చామని రిజిస్ట్రేషను ప్రక్రియ కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి కార్యాలయంలో అధికారి నుండి క్రింది స్థాయి సిబ్బంది వరకు రిజిస్ట్రేషను అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలంతా ఈ నెల రోజులు జరిగే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని, అంతర్జాతీయ యోగా వేడుకలను విజయవంతం చేయాలన్నారు. అందరూ యోగా ఆవశ్యకతను తెలుసుకునేలా అవగాహన పెంచాలని అన్నారు. ప్రజలు, వివిధ సంస్థలు, మీడియా సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు యోగా మంత్ లో భాగంగా శిక్షణలు, ప్రత్యేక యోగాలు నిర్వహించి, స్వర్ణాంధ్ర లక్ష్యాల్లో భాగంగా హెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధనకు శ్రీకారం చుట్టాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ విభాగ అధికారి డాక్టరు ఏ.హరి శ్రీనివాసు, ఆయుష్ కో- ఆర్డినేటరు డాక్టరు ఏ.శ్రీరామ్, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ,జిల్లా టూరిజం అధికారి ఏ.వి.అప్పారావు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి యం.రాజేష్,ఫిజికల్ డైరెక్టర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి ని కలిసిన ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి మెగా డిఎస్సి నుండి ఏజెన్సీ పోస్టు మినహాయించాలని డిమాండ్





బుట్టాయిగూడెం మే 23 ( శ్రీ చక్ర)ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి రాష్ట్ర కమిటీ రాష్ట్ర సచివాలయం, అమరావతి పర్యటనలో రెండవరోజు - (గిరిజన సలహా కమిటీ) ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి ప్రతినిధులు ముఖ్యమంత్రి వారి ప్రత్యేక కార్యదర్శి వారిని కలిసి మెగా డిఎస్సి - 2025 లో ప్రకటించిన షెడ్యూల్ ప్రాంత పోస్టులను మినహాయించి, ప్రత్యేక సప్లిమెంటరీ నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. నూతనంగా ఏర్పడిన టిఏసి తక్షణమే సమావేశమై షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామక చట్టం చేయుడానికి పూనుకోవాలని డిమాండ్ చేయగా షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం చేయడానికి ప్రభుత్వం సానుకూలంగా ఆయన ఉందని తెలియజేశారు. గత 14వ తారీకు నుంచి రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏల ముందు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల ప్రభావం కారణంగా టి ఏ సి ఏర్పాటు, షెడ్యూల్ ప్రాంత నియామకల చట్టం చేయడానికి ప్రభుత్వం చొరవ తీసుకున్నప్పటికీ, ఈ డీఎస్సీలో ప్రకటించిన ఏజెన్సీ పోస్టులను మినహించి ప్రత్యేక నోటిఫికేషన్ ఇవ్వని యెడల ఆదివాసి నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నదని, ఏజెన్సీ ప్రాంతాలకు ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం పునరాలోచించి ఈ నోటిఫికేషన్ నుంచి మినహాయించి ప్రత్యేక సప్లమెంటరీ నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో ఆందోళనలో ఉన్న ఆదివాసి యువత ఉద్యమాన్ని ఉదృతం చేస్తారని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి మన్యం జిల్లా గౌరవ అధ్యక్షులు పార్వతి పురం మాజీ ఎం ఎల్ ఎ నిమ్మక జయరాజు, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ వైస్ ఛైర్మెన్ మరియు ఏలూరు జిల్లా ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి, కేంద్ర కమిటీ సభ్యులు మడివి నెహ్రూ, కోర్ కమిటీ సభ్యులు కంగాల శ్రీనివాసరావు, ఏ ఎస్ ఆర్ జిల్లా చైర్మన్ రామారావు దొర, ఏ టి ఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తెల్లం రాములు, ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఎఎస్ఆర్ జిల్లా బోయపల్లి సింహాచలం, ఎపిసిపిఎస్ఇఎ ఎఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు మసడా ఈశ్వరరావు, జిఎస్ యు ఏఎస్సార్ జిల్లా అధ్యక్షులు కిషోర్ కిరసాని. ఎఐఎఇఫ్ సలహాదారులు పొడియం పండు దొర, ఎఎస్పి రాష్ట్ర ప్రచార కార్యదర్శి తెల్లం లక్ష్మనరావు, ఎపిఎజేఏసీ ఏలూరు జిల్లా కార్యదర్శులు తెల్లం రవిప్రసాద్, సరియం కన్నపరాజు, ఆదివాసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సోదెం నవీన్ కుమార్, మాదాల చంటి తదితరులు పాల్గొన్నారు

## లిక్కర్ స్కామ్‌లో జగన్‌పై నిందలు

**లేనిపోని ఆరోపణలతో అబద్దాలు**

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ సాకే శైలజానాథ్**




అమరావతి,మే 23(ఆర్ఎన్ఎ): ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైఎస్ జగన్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత శైలజానాథ్ మండిపడ్డారు.. సీఎం చంద్రబాబు అధికార దుర్విని యోగం చేస్తున్నారని విమర్శించిన ఆయన.. జగన్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. మద్యం అక్రమాలపై ఆధారాలు చూపాలని వైఎస్ జగన్ సవాల్ చేశారు.. దీనిపై ఏమీ సమాధానం చెప్పలేక టీడీపీ నేతలు చేతులు ఎత్తేశారని సెటైర్లు వేశారు.. నిజంగా డేటా డిలిట్ చేస్తే దాని వెనుక మొత్తం డిపార్ట్‌మెంట్ ఉన్నట్టే కదా..? అని ప్రశ్నించారు. ఆధారాల్లేవని ఒకవైపు చెప్తూనే మరోవైపు బ్యాక్‌ఎండ్ లో ఉన్నాయని రాశారు. అంటే బ్యాక్‌ఎండ్‌లో మీకు కావాల్సినట్టు ఆధారాలు తయారు చేస్తున్నారనే అనుమానం కలుగుతోందన్నారు. మద్యం కేసులో సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి ఒక్కొక్కరు ఒక్కో రీతిలో ఆరోపణలు చేశారని శైలజానాథ్ ఫైర్ అయ్యారు.. నిజంగా అక్రమాలు జరిగి ఉంటే బేవరేజ్ కార్పోరేషన్ అధికారులందరి మీదా ఎందుకు కేసులు పెట్టలేదని ప్రశ్నించారు. డిస్టలరీల మీద కూడా కేసులు పెట్టి ఎందుకు విచారణ చేయలేదు..? అని నిలదీశారు. ఆధారాలు లేకుండా కట్టుకథలు చెప్పటం మానాలని సూచించారు. ప్రజలకు ఇవ్వాల్సిన సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు జనాన్ని మోసం చేసినందునే వచ్చే నెల 4వ తేదీన వెన్నుపోటు- దినాన్ని నిర్వహిస్తున్నాం అని ప్రకటించారు. నిన్నటి ప్రెస్‌మీట్ లో జగన్ వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం పూర్తిగా అరికట్టేందుకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి

**జూన్ ఒకటవ తేదీ నుండి 26 వ తేదీ వరకు కార్యక్రమాల నిర్వహణ:జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**





కర్నూలు , జూన్ 23 (శ్రీచక్ర): జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం పూర్తిగా అరికట్టేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నషా ముక్త్ భారత్ అభియాన్ అమలుపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వము నషా ముక్తభారత్ అభియాన్ పథకం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. 13 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలు మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు అధ్యయనాల్లో తేలినందున, పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు జరగాలని కలెక్టర్ తెలిపారు. బస్టాండ్ లు, రైల్వే స్టేషన్ లలోనూ రాత్రి సమయాల్లో పార్కులు , ఓపెన్ ప్లేసెస్ , ఫ్లై ఓవర్ల లాంటి ప్రదేశాలలో కూడా ఉంటారని, వారిపై గట్టిగా నిఘా పెట్టి వారిని రిహాబిలిటేషన్ సెంటర్ లకు తరలించి చికిత్స అందించే విధంగ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. మత్తు పదార్థాలను వినియోగించే వారిని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ప్రత్యేక వార్డులో ఉంచి వారికి, మంచి వైద్య సౌకర్యాలు, కౌన్సిలింగ్ చేసి వారిని తిరిగి మత్తుపదార్థాల వైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని జి జి హెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. మత్తు పదార్థాలు వాడుతున్న వారికి వాటి నుండి విముక్తి పొందే చర్యల్లో భాగంగా యోగా , ఫుట్ బాల్, వాలీబాల్ క్రీడలలో పోటీలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిఎస్ డి ఓను ఆదేశించారు. జూన్ 1 వ తేదీ 7 వ తేదీ వరకు పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని, ఇందులో ఎన్ ఎస్ ఎస్ , స్కౌట్స్ , ఎన్ సిసి , యూనివర్సిటీ, కాలేజీ విద్యార్థులు కూడా పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే వర్క్ షాప్ లు కూడా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీ నుండి జూన్ 14 వ తేదీ వరకు వాల్ పెయింటింగ్స్, పోస్టర్లు తయారు చేయించి యూనివర్సిటీలు, కాలేజీలు, స్కూళ్లలో విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ జిల్లా విద్యా శాఖాధికారిని ఆదేశించారు. జూన్ 15 వ తేదీ నుండి జూన్ 21 వ తేదీ వరకు చర్చలు , కాంపిటీషన్స్, సెమినార్లు, వెబ్ నార్ లు నిర్వహించాలని ఆర్ఐఓ , డి వి ఈ ఓ ను ఆదేశించారు. జూన్ 22వ తేదీ నుండి జూన్ 26 తేదీ వరకు కర్నూలు మున్సిపల్ కమిషనర్ , కమ్యూనిటీ మెంబర్స్ , స్వచ్ఛంద సంస్థల ద్వారా అవగాహన ర్యాలీలు, సంతకాల సేకరణ, బైక్ ర్యాలీలు తదితర కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 26 వ తారీకున ప్రతి కార్యాలయంలో, ప్రతి స్కూల్, కాలేజీ యూనివర్సిటీలో మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఏడి డిజేబుల్డ్ రయీస్ ఫాతిమా, లీగల్ సెల్ అడ్వకేట్ హేమలత, మెప్మా పీడీ నాగ శివలీల ,జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ ఓ డాక్టర్ శాంతి కళ ,ఐ సి డి ఎస్ పి డి నిర్మల, డిఇఓ శామ్యూల్ పాల్, డిఎస్పి బాబు ప్రసాద్, హాస్పిటల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసులు, డి ఆర్ డి ఎ పి డి రమణారెడ్డి ,ఏపిడి శ్రీధర్, డి వి ఈ ఓ సురేష్ బాబు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
శనివారం 24 మే 2025

# క్రెడాయ్ ప్రాపర్టీ అండ్ బిల్డ్ టెక్ షో ప్రారంభించిన మంత్రి టి.జి భరత్





కర్నూలు, మే 23 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని ఎస్టీబీసీ కళాశాల మైదానంలో క్రెడాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రాపర్టీ అండ్ బిల్డ్ టెక్ షో కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి భరత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. శుక్రవారం ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ అతిథులతో కలిసి ప్రాపర్టీ అండ్ బిల్డ్ టెక్ షో లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. స్టాల్స్ యజమానులు తమ వెంచర్ల గురించి మంత్రికి వివరించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రియల్ ఎస్టేట్ రంగానికి మంచి రోజులు వచ్చాయని చెప్పారు. బిల్డర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం నిరంతరం ఉంటుందని వెల్లడించారు.ఏరాష్ట్రంలో అయినా రియల్ ఎస్టేట్ రంగం బాగుంది అంటే ఆ రాష్ట్ర ప్రభుత్వం బాగా పనిచేస్తున్నట్లు భావించాలన్నారు. జిల్లాలోని ఓర్వకల్లు పారిశ్రామికవాడలో పరిశ్రమల ఏర్పాటుకు వేగంగా అడుగులు పడుతున్నాయని చెప్పారు. ఇప్పటికే 14 వేల కోట్ల రూపాయలతో సెమీ కండక్టర్ ప్రాజెక్టు కు క్లియరెన్స్ ఇవ్వడం జరిగిందని, అలాగే ఎలక్ట్రిక్ వెహికల్స్ పరిశ్రమకు కూడా క్యాబినెట్లో క్లియరెన్స్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. అనంతరంక్రెడాయ్ ప్రాపర్టీ అండ్ బిల్డ్ టెక్ షో డైరీని మంత్రి ఆవిష్కరించారు.

## ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

ఒంగోలు,మే 23 ): ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కొమరోలు మండలం తాటిచెర్లమోటు- వద్ద శుక్రవారం మధ్యాహ్నం కారును ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను గిద్దలూరు ప్రభుతాసుపత్రికి తరలించారు. అయితే వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మరోవైపు మృతదేహాలను పోలీసులు చేసుకున్న అనంతరం పోస్ట్‌మార్టం నిమిత్తం ఒంగోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# నేర నివారణే ప్రథమ కర్తవ్యంగా బాగా పని చేయాలి

**విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు**
**పెండింగ్ కేసులు తగ్గించాలి**
**రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి భాధ్యత**
**సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి**
**పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**






కర్నూలు, మే 23 (శ్రీచక్ర): విధులలో పోలీసులు అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సంధర్బంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నేర సమిక్షా సమావేశం నిర్వహించారు. పోలీసు అధికారులతో మాట్లాడారు. కర్నూలు , పత్తికొండ , ఆదోని , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ గారు సమిక్షించి ఆరా తీశారు. పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు, సూచనలు చేశారు. డాభాల్లో మద్యం, ఒపెన్ డ్రింకింగ్, పేకాట వంటి అసాంఘిక కార్యకలపాల పై గట్టి చర్యలు చేపట్టాలన్నారు. అసాంఘిక కార్యకలపాలను ప్రోత్సహిస్తే ఎస్పీ గారి స్పెషల్ టీమ్స్ రంగంలోకి దిగి దాడులు చేస్తాయన్నారు. పెండింగ్ కేసులు తగ్గించాలన్నారు. మెజిస్ట్రేట్ లను కలిసి పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పెండింగ్ కేసులలో ముద్దాయిల అరెస్టు గురించి ఆరా తీశారు. ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా భాదితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేసుల దర్యాప్తుల పై డిస్పీ స్ధాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా హైవే పెట్రోలింగ్ పోలీసులు బాగా పని చేయాలన్నారు. పోలీసు అధికారులు గ్రామాల పర్యటనకు వెళ్ళినప్పుడు రోడ్డు ప్రమాదాల మలుపులు, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి రేడియం స్టిక్కర్స్, బారికేడ్స్, బ్లింకర్స్, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఒక్కరి ప్రాణం కాపాడినా వారి కుటుంబాన్ని కాపాడటమేనన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఓటిపి ఫ్రాడ్స్ పలు రకాల సైబర్ మోసాలతో ప్రతి రోజు కు రాష్ట్ర వ్యాప్తంగా కోటి రూపాయల వరకు ప్రజలు సైబర్ నేరాల బారిన పడి నష్టపోతున్నారన్నారు. డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. మిస్సింగ్ కేసులను ఛేధించాలన్నారు. అనంతరం గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నేర సమిక్షా సమావేశంలో డిఎస్పీలు బాబు ప్రసాద్, ఉపేంద్రబాబు , హేమలత , ఏ ఆర్ డి ఎస్ పి భాస్కర్ రావు , సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.

# బతికే అవకాశం లేకున్నా.. బతికించారు

**14 ఏళ్ల బాలికకు బహుళ అవయవాల వైఫల్యం**
**జ్వరం, దగ్గు, కడుపునొప్పితో ప్రారంభం**



కర్నూలు, మే 23 (శ్రీచక్ర): గుంతకల్లు ప్రాంతానికి చెందిన 14 ఏళ్ల బాలికకు బహుళ అవయవాలు విఫలమై, తీవ్ర ప్రాణాపాయంలోకి వెళ్లిపోయింది. ఆమె బతికే అవకాశాలు కేవలం 15 శాతం మాత్రమే మిగిలాయి. అయినా కూడా కర్నూలు కిమ్స్ కడల్స్ కి చెందిన సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రీషియన్, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ నవీన్ రెడ్డి బృందం అత్యంత నైపుణ్యంతో వైద్యం చేసి, ఆమెను కాపాడింది. ఈ వివరాలను డాక్టర్. నవీన్ రెడ్డి మీడియాకు శుక్రవారం తెలిపారు. 8వ తరగతి చదువుతున్న ఆ బాలికకు ముందుగా జ్వరం, దగ్గు, కడుపునొప్పి మొదలయ్యాయి. రెండోరోజే ఆమె పరిస్థితి విషమించింది. పిలిచినా పలకట్లేదు. స్థానికంగా ఒక ఆస్పత్రికి తీసుకెళ్లగా బీపీ పూర్తిగా పడిపోయిందని గుర్తించి వెంటనే కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. సాధారణంగా ఆ వయసు వారికి 110/70 ఉండాల్సిన బీపీ కాస్తా ఆమెకు కేవలం 60/30 మాత్రమే ఉంది. గుండె పనితీరు కూడా పడిపోయింది. సాధారణంగా గుండె పనితీరు కనీసం 65% ఉండాల్సినది కేవలం 15% ఉంది. కాలేయం తీవ్రంగా విఫలమైంది, లివర్ పని చేయకపోవడం వల్ల 70కంటే తక్కువ ఉండాల్సిన అమ్మోనియా ఏకంగా 813 ఉంది, ఎస్‌జీఓటీ 40లోపు ఉండాల్సినది 12వేలు ఉంది. దీనితో పాటు కిడ్నీలు కూడా దెబ్బతిన్నాయి, అందువలన 0.9 లోపు ఉండాల్సిన క్రియాటినైన్ ఏకంగా 7కు చేరింది, 20 లోపు ఉండాల్సిన యూరియా 211 ఉంది. వీటన్నిటి వలన ఆమెకు ఊపిరి ఆడట్లేదు. ఆమెకు మల్టీ ఆర్గాన్ డిస్‌ఫంక్షన్ సిండ్రోమ్(ఎంఓడిఎస్) అనే సమస్య వచ్చిందని గుర్తించాం. దాంతో ఆమె బతికే అవకాశాలు చాలా తక్కువ ఉన్నాయి. ఇన్ఫెక్షన్ వల్ల ఇలాంటి సమస్యలు వస్తుంటాయి. తీవ్రత వల్ల అవయవాలు పనిచేయకుండా విషమ పరిస్థితి తలెత్తింది. దాంతో వెంటనే చికిత్స ప్రారంభించాం. ముందుగా వెంటిలేటర్ మీద పెట్టి, బీపీ పెంచేందుకు తగిన మందులు ఇచ్చాం. ఆమె కిడ్నీ, కాలేయం పనితీరు బాగోకపోవడంతో వెంటనే డయాలసిస్ చేయాల్సి వచ్చింది. కుటుంబ సభ్యులతో చర్చించిన తర్వాత.. బాలికకు కంటిన్యువస్ కిడ్నీ రీప్లేస్‌మెంట్ థెరపీ (సీకేఆర్‌టీ) ప్రారంభించాం. ఇది చాలా అత్యాధునికమైన డయాలసిస్ విధానం. ఇలా 72 గంటలు చేశాక పరిస్థితి కొంత మెరుగుపడింది. తర్వాత సాధారణ డయాలసిస్ చేయించాం. ఐసీయూలో ఒక వారం పాటు చికిత్సతో కోలుకున్న తర్వాత వెంటిలేటర్ తీసేశాం. తర్వాత పది రోజుల్లో శారీరకంగా, మానసికంగా కోలుకునేందుకు అవసరమైన రీహాబిలిటేషన్ చేశాం. కుటుంబసభ్యుల మద్దతుకు తోడు.. నర్సులు కూడా పూర్తిస్థాయిలో సంరక్షించడంతో ఆమె కొత్త జీవితాన్ని ప్రారంభించడానికి సిద్ధమైంది. ఎంఓడీఎస్.. అత్యంత ప్రమాదకరం మల్టీ ఆర్గాన్ డిస్‌ఫంక్షన్ సిండ్రోమ్ (ఓఆూ) చిన్న పిల్లల్లో వస్తే పలు రకాల ఇన్ఫెక్షన్లు వస్తాయి, పోషకాహార లోపం, రక్తపోటు తగ్గిపోవడం, క్రమంగా అన్ని అవయవాలు విఫలం కావడం లాంటివి ఉంటాయి. కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో ఉన్న అత్యాధునిక సదుపాయాలకు తోడు నిపుణులైన వైద్యబృందం ఉండడంతో ఈ సమస్యలను అధిగమించడానికి వీలుపడింది. ఇలాంటి కేసుల్లో తక్షణ స్పందన మరియు పిఐసియు స్పెషలిస్ట్ చాలా అవసరం అని డా నవీన్ రెడ్డి ఐసియు ప్రాముఖ్యత గురించి వెల్లడించారు.

# యోగాంధ్రలో ప్రజలు భాగస్వామ్యులు కావాలి



**అంతర్జాతీయ యోగా దినోత్సవం ను ఘనంగా నిర్వహించుకోవాలి**
**జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య**







కర్నూలు మే 23 (శ్రీచక్ర): యోగాంధ్రలో ప్రజలు భాగస్వామ్యులు అయి అంతర్జాతీయ యోగా దినోత్సవం ను ఘనంగా నిర్వహించుకోవాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుండి రాజ్ విహార్ సెంటర్ వరకు నిర్వహించిన యోగాంధ్ర ర్యాలీని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్రలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘనంగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 రోజున ప్రజలందరూ పాల్గొని ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు, ఇప్పటికే యోగాంధ్ర క్యాంపేయన్ ప్రారంభించుకోవడం జరిగిందని, అంతర్జాతీయ యోగా దినోత్సవం ఇంకా ఒక నెల ఉన్నదని, ఈ నెల రోజులు యోగ గురించి ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉందని, జూన్ 21 వ తారీకున విశాఖపట్నంలో మెగా ఈవెంట్ జరుగుతుందని దీనికి కొనసాగింపుగా రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా కార్యక్రమంలో పాల్గొనాలనే లక్ష్యంతో ఈ క్యాంపియన్ ను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఈనెల 24 మరియు 25 తేదీలలో మాస్టర్ ట్రైనర్స్ కి ఓరియంటేషన్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని, మాస్టర్ ట్రైనర్స్ మండల స్థాయిలో వారం రోజులు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని, ఈ యోగ ప్రోటోకాల్ ప్రకారం ట్రైనర్స్ కు ఐదు రోజులు, జనరల్ పబ్లిక్ కు 3 రోజులు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం యోగాసనాల పోటీలు నిర్వహించి గ్రామస్థాయిలో యోగా ను బాగా చేసిన వారికి మండల స్థాయిలో , మండల స్థాయిలో బాగా యోగ చేసిన వారికి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జూన్ 21వ తారీఖున అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున బాగా యోగా చేసిన వారికి బహుమతులు బహుకరించడం జరుగుతుందని అన్నారు. ప్రతిరోజు యోగా పై అవగాహన కల్పించుట కొరకు, ర్యాలీలు, మానవహారాలు ఏదో ఒక ఈవెంట్ ద్వారా యోగా కార్యక్రమాన్ని ప్రోత్సహించడం కోసం ఒక నెల పాటు క్యాం పేయన్ జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ కోర్ట్ జడ్జి కిషోర్ గారు, డిఎస్ఓ రాజా రఘువీర్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డిఎస్ డి ఓ భూపతి రావు, డిఏఓ డాక్టర్ శ్రీనివాసులు, ఆయుష్ డిపార్ట్మెంట్ డాక్టర్ కె వి ఎన్ ప్రసాద్, రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి, వినియోగదారుల సంఘాల అధ్యక్షులు శివ మోహన్ రెడ్డి, ఐఓసి సేల్స్ ఆఫీసర్ రామ్మోహన్, వివిధ కంపెనీల గ్యాస్ ఏజెన్సీ ల సిబ్బంది, రేషన్ షాప్ డీలర్లు, వివిధ కంపెనీల పెట్రోల్ బంక్ డీలర్లు మరియు వారి సిబ్బంది పౌరసరఫరాల శాఖ కార్యాలయం సిబ్బంది తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం సక్రమంగా అమలు చేయాలి

**కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి**
**బాధిత కుటుంబాలకు రాష్ట్రంలోనే అత్యధికంగా రూ.4 కోట్లు పరిహారం చెల్లించాం**
**ఇంటిస్థలం, ఉద్యోగం త్వరితగతిన ఇచ్చేలా చర్యలు తీసుకోవాలిఅధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**






కర్నూలు, మే 23 (శ్రీచక్ర): ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం సక్రమంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు కు సంబంధించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గారు, జిల్లా అధికారులు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 2013 నుండి 2025 వరకు పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అండర్ ఇన్వెస్టేషన్ కేసులను పోలీసు అధికారులతో సమీక్షించారు..చాలా రోజుల నుంచి పెండింగ్ లో ఉన్న కేసులను కూడా త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... అదే విధంగా ఛార్జ్ షీట్ అయి నెంబరింగ్ కాని కేసుల వివరాల లిస్ట్ ఇవ్వాలని, సంబంధిత నివేదికను జడ్జి గారికి అందజేసి నెంబరింగ్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. కాస్ట్ సర్టిఫికెట్ కారణంగా ఏ కేసు కూడా పెండింగ్ ఉండకూడదని, రెవెన్యూ అధికారులు ఈ అంశంపై తక్షణం స్పందించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్, డిసిఆర్బి సిఐ లు సమన్వయంతో ఇప్పటివరకు ఉన్న కేసులకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించాలని, తద్వారా కేసు స్టేటస్ ఏ స్థాయిలో ఉంది అని తెలుస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధిత కుటుంబాలకు త్వరితగతిన రిలీఫ్, ఇతర ప్రయోజనాలను అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత 6 నెలల్లో బాధిత కుటుంబాలకు మానిటరీ రిలీఫ్ కింద రూ.4 కోట్లు అందించామన్నారు. ఇంకా పెండింగ్ లో రూ. 50 లక్షలు ఉందని, ఆ మొత్తాన్ని కూడా త్వరితగతినిచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలోనే ఇంత ఎక్కువ మొత్తం లో మానిటరీ రిలీఫ్ ఇచ్చిన జిల్లా కర్నూలు జిల్లా అని, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ కి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.. హత్య కేసులకు సంబంధించి బాధితులకు ఇంటిస్థలం, ఉద్యోగం త్వరితగతిన ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్, ఆర్డీవో లను ఆదేశించారు.. అలాగే ఇప్పటివరకు 19 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, మిగిలిన వారికి కూడా ఖాళీగా ఉన్న పోస్టులలో అర్హత మేరకు ఉద్యోగాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్వో ను ఆదేశించారు... వచ్చే సమావేశం నాటికి పెండింగ్ లో ఉన్న అందరికీ ఇంటి పట్టాలు, ఉద్యోగం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు..ఎస్సీ వసతి గృహాల మరమ్మతులకు గాను రూ.7 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, అందులో దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయని, పెండింగ్లో ఉన్న 20 శాతం పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. అదే విధంగా హాస్టళ్లకు వంట పాత్రలు కూడా కొత్తవి మంజూరు చేశామన్నారు. డివిఎంసి సభ్యులు ప్రస్తావించిన అంశాలపై కలెక్టర్ స్పందిస్తూ నగరంలోని 18, 19 వార్డులలో అంగన్వాడి సెంటర్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ కేసులకు సంబంధించి సోషల్ మీడియాలో రూమర్లు వ్యాపింప చేయడం వల్ల శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతుందని తెలిపారు.. అలా చెయ్యకుండా సభ్యులు చొరవ తీసుకోవాలని ఎస్పీ సూచించారు.. ఏవైనా సమస్య ఉంటే సమావేశం వరకు ఆగకుండా తనకు గానీ, కలెక్టర్ గారి దృష్టికి కానీ తీసుకొని వస్తే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ సూచించారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, కర్నూలు ఆర్డీవో సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్, సాంఘిక సంక్షేమ అధికారి తులసీ దేవి, డివిఎంసి సభ్యులు రవికుమార్, సురేష్ గౌడ్, వెంకట నాగరాజు యాదవ్, మాలతి, మధు నాయక్, మద్దిలేటి, కురువ మద్దిలేటి, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## భారత సైన్యానికి ప్రధాని మోడీకి మద్దతుగా హసన్ బాదలో ర్యాలి.




రామచంద్రపురం, మే 23(శ్రీచక్ర) భారత సైన్యానికి ప్రధాని మోడీకి మద్దతుగా రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆద్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ,తిరంగ యాత్ర నిర్వహించారు.భారత త్రిదళాల సైన్య పోరాట స్ఫూర్తిని అభినందిస్తూ ఈ ర్యాలీ నిర్వహించినట్లు సర్పంచ్ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి వీరభద్రరావు, బీజేపీ నాయకులు దొంతంశెట్టి ఓం ప్రకాష్, జనసేనా నాయకులు చింతపల్లి సతీష్ గ్రామ పెద్దలు చిగురుపాటి బుల్లి రాజు,చోడిశెట్టి వీరభద్రరావు, బొల్లం సత్తిరాజు,వార్డ్ సభ్యులు సి.ఎచ్ పాండు,పంచాయతీ కార్యదర్శి కాశీ రాకేష్ కుమార్,పంచాయతీ సచివాలయం రెవిన్యూ సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో చేపలు, మాంసం విక్రయాలపై నిషేదం




కాజులూరు, మే 23 ( శ్రీచక్ర)బహిరంగ ప్రదేశాలలో చేపలు, మాంషం విక్రయాలను నిషేదించాలని గొల్లపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.వి రవిప్రసాద్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన రహదారుల వెంబడి విచల విడిగా చేపలు, మాంషం విక్రయాలు చేస్తున్నారన్నారు. వీటి వలన బారీ వర్షాల నేపద్యంలో పరిశరాలు అస్థవ్యస్థంగా తయ్యారై అపారిశుధ్య వాతావరణ ఏర్పడి ప్రజలు ఆనారోగ్యాలపాలయ్యే ప్రమాదం తలెత్తిందన్నారు. అంతేకాకుండా వ్యాపారులు చేపలు, మాంషం వ్యర్థాలు ప్రక్కనే ఉన్న డ్రైనేజీలలో పడవేయటంతో నీటి ప్రవాహం' నిలిచిపోయి కొద్దిపాటి వర్షాలకే వీదులు, రహదారులు జలమయమౌతున్నాయన్నారు. గ్రామంలోని మార్కెట్ సెంటరులో ప్రభుత్వం చేపలు, మాంషం విక్రయదారులకోసం ప్రతేక మార్కెట్ షెడ్లు నిర్మించినా వ్యాపారులు వాటిని వినియోగించటం లేదన్నారు. పంచాయతీ పాలకవర్గ తీర్మాణం మేరకూ బహిరంగ ప్రదేశాలలో చేపలు, మాంసం విక్రయాలను నిషేదించాలని వ్యాపారులకు నోటీసులు జారీ చేసామన్నారు. వ్యాపారులు అవసరమైతే మార్కెట్ షెడ్లు వినియోగించుకోవాలని నోటీసులలో పేర్కొన్నామన్నారు. ।

# డ్రైనేజీపై అక్రమలు తొలగించాల్సిందే

**సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదం.**
**మంగళవారం నుండి పనులు ప్రారంభానికి శ్రీకారం**





కాజులూరు మే 23(శ్రీచక్ర) కాజులూరు మండలం గొల్లపాలెంలో కాకినాడ- కోటిపల్లి ఆర్ అండ్ బి ప్రదాన రహదారి వెంబడి ఉన్న డ్రైనేజీ పై అక్రమలు తొలగించి డ్రైన్ లో సిల్ట్ తీసేందుకు అధికారులు మంగళవారం నుంచి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు శుక్రవారం గ్రామపంచాయతీ వద్ద కార్యదర్శి కె.వి రవి ప్రసాద్ ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి పంచాయతీ పాలకవర్గంతో పాటు గ్రామానికి చెందిన పలువురు రాజకీయ నేతలు, వ్యాపారస్తులు, గ్రామస్తులు హాజరయ్యారు. దీంతో సమావేశంలో డ్రైనేజీ పై ఆక్రమణలు కారణంగానే డ్రైనేజీలో సిల్డ్ తీయడానికి వీలు పడతలేదని కొద్దిపాటి వర్షానికి రహదారిపై నీళ్లు నిలబడి పోవటం, ప్రయాణికులకు సైతం అసౌకర్యం కలిగించడాన్ని సమావేశానికి హాజరైన వారందరూ కూలంకషంగా చర్చించుకున్నారు. దీంతో సమస్య ఇది ఏఒక్కరిదీ కాదని ప్రజలు సమస్యగా భావించి దీన్ని ప్రతి ఒక్కరు అంగీకరించి తీరాల్సిందేనని ఒక నిర్ణయానికి వచ్చి సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరు ఏకగ్రీవంగా ఆక్రమణలు తొలగించి డ్రైన్ లో సిల్ట్ తీయడానికి ఆమోదించారు. అయితే ఇదే సమస్యపై ఏళ్ల తరబడి పంచాయతీలో పలు సందర్భాల్లో పలుమార్లు తీర్మానాలు చేసినప్పటికీ ఏదో రూపంలో ఆటంకాలు ఏర్పడుతూ ఇప్పటివరకు ఈ ఆక్రమణపై అదికారులు ఏవిధమైన చర్యలు తీసుకోలేకపోయారు. ఎట్టకేలకు ఆక్రమణలు తొలగించడానికి సైతం సమావేశాని హాజరైన ప్రతి ఒక్కరు ఆమోదించటం ఇది మంచి శుభ పరిణామని సమావేశానికి హాజరైన పాలకవర్గం , ప్రజాప్రతినిధులు తోపాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మంగళవారం నుండి పనులు ప్రారంభం: కార్యదర్శి రా రవి ప్రసాద్.గొల్లపాలెంలో డ్రైనేజీ పై ఆక్రమలు తొలగించడానికి శుక్రవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించడంతో మంగళవారం నుండి పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి కెవి రవి ప్రసాద్ ఆంధ్రప్రభ ప్రతినిధికి తెలియజేశారు. శని ఆది సోమ వారాల్లో నేరుగా వ్యాపారస్తులను కలిసి విషయం తెలియజేసి వారి నుండి సంతకాలు సైతం తీసుకుని పనులు ప్రారంభిస్తామన్నారు. గ్రామంలో దండోరా వేయిస్తుంటే సరిగా వినబడటం లేదని తమకు తెలియలేదని తరచూ పలువురు తెలియజేయడాన్ని దృష్టిలో పెట్టుకుని తాము ఇలా చేస్తున్నామని కార్యదర్శి స్పష్టం చేశారు. గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్నమౌనిక, తాడి వాసు రెడ్డి, మాజీ సర్పంచ్ పోతురాజు బాబురావు, కూటమి నేతలు గుబ్బల ఏసురాజు, తోట కృష్ణ అంగర క్రిష్ణ,అంగర శ్రీను,కోకా హరి, పిల్లారి శెట్టి రామచంద్రరావు,వడ్డాది ధరణి వడ్డి వీరబాబు,గొల్లపల్లి చిన్న, శాఖ శ్రీ రామ్,పలి వెల రాజు,వనమాడి శ్రీను,మాతా నాగరాజు,బిరుదా రమేష్,కొలిశెట్టి స్వామి,రెడ్డి వెంకటేశ్వరరావు,జొన్నకూ? వెంకటేశ్వరావు నక్కా శ్రీను,అత్తిలి వెంకటరమణ,కామ రాజు, బొమ్మిడి శీను ,బొమ్మిడి సోమాలమ్మ, జనపల్లి భీముడు తదితరులు సమావేశానికి హాజరైన వారిలో ఉన్నారు.

## పక్కా గృహాల నిర్మాణంపై సమీక్ష సమావేశం...,

పలు శాఖాధికారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్...



కోట మే 23 (శ్రీచక్ర) : కోట మండలం స్థానిక ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,ఎన్ ఆర్ ఈ జి ఎస్ ఏపీవో,పొదుపు ఏపిఎం, హౌసింగ్ ఏఈ లతో పక్కా గృహాల నిర్మాణంపై క్లుప్తంగా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.అయితే ఈ సమావేశంలో భాగంగా గృహాల నిర్మాణ దశలు నిమిత్తము జనవరి 1 నుంచి ఇప్పటివరకు నిర్ణయించినటువంటి 160 గృహములకు గాను ఇప్పటివరకు 53 గృహములు పూర్తి చేయగా మిగతా 107 గృహములను పూర్తి చేయుటకు సంబంధించిన పథకాలను చెందిన పిఎం ఏవై గ్రామీణ 16 -17,17-18,21-22 అలాగే పిఎంఏవై జఆం 2022-23 పథకములకు సంబంధించిన లబ్ధిదారుల గురించి లినీటిల్ లెవెల్,రూఫ్ లెవెల్,ఆర్సి లో ఉన్నటువంటి 107 గృహములను పూర్తి చేయుటకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అందరికి తగు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది.దీనిపై లబ్ధిదారులకు ఐకెపి వారి ద్వారా అదనముగా ఋణములు మంజూరు చేయు నిమిత్తం ఏపిఎం,ఏ పీ ఓ లతో 90 రోజుల పని దినములుకు సంబంధించి వారితో చర్చించి బిల్లులు మంజూరు చేయవలసినటువంటి నగదును వెంటనే విడుదల చేయుటకు వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.దీనిలో భాగంగా కోట మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,పొదుపు ఏపీఎమ్ అనీలా, ఎన్ఆర్ఈజిఎస్ పూర్ణిమ,హౌసింగ్ ఏఈ భాస్కర్ రావు లు పాల్గొన్నారు.

# కొల్లేరు భూములపై వివిధ శాఖలతో సమావేశం నిర్వహించిన జె. సి.రాహుల్ కుమార్ రెడ్డి





భీమవరం మే 23 శ్రీ చక్ర కొల్లేరు ఎకో జోన్ నిర్ధారణపై గ్రామసభల ద్వారా అందిన విజ్ఞాపనలను పరిశీలించి, సంబంధిత పరిధిలోని ప్రజలకు ఏకోజోన్ ఏర్పాటుపై అవగాహన కల్పించి తదుపరి చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారుశుక్రవారం కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఎకో సెన్సిటివ్ జోన్ నిర్ధారణపై గ్రామ సభల ద్వారా అందిన అభిప్రాయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిమాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు కొల్లేరు నుండి పది కిలోమీటర్ల వరకు ఈ.ఎస్.జెడ్ (ఎకో సెన్సిటివ్ జోన్) నిర్ధారించాల్సి ఉందన్నారు. ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో గల ఐదు మండలాలలోని 31 గ్రామాల ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు నిర్వహించిన గ్రామసభలలోని అర్జీలను పరిశీలించి, ఏకోజోన్ ఏర్పాటుపై వారి సందేహాలను నివృత్తి చేసి తిరిగి అభిప్రాయాలు స్వీకరించాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన గ్రామసభలు అనుసరించి వాటిలో ప్రజల నుండి వచ్చిన వినతులను బట్టి సంబంధించిన శాఖల వారి, గ్రామసభల్లో ప్రజలు ఏమైతే ప్రస్తావించారో వారికి ఇంకా విపులముగా, అర్థమయ్యేలా ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు. తదుపరి సమావేశమునకు గ్రౌండ్ లెవెల్ లో ఈ ఎస్ జెడ్ పై ప్రజలకు ఉన్న సందేహాలు నివృత్తి చేసి,వారి యొక్క సూచనలు, ఇబ్బందులు తెలుసుకుని రిపోర్టు రూపంగా సమర్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అధికారులను ఆదేశించారు. తదుపరి సమావేశం నకు సంబంధిత శాఖల జిల్లాస్థాయి, మండలస్థాయి అధికారులతో నిర్వహించి అనంతరం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, పశ్చిమగోదావరి జిల్లా డిఎఫ్ఓ ఆశా కిరణ్, ఏలూరు వైల్డ్ లైఫ్ డి ఎఫ్ ఓ బి.విజయ, ఇంచార్జ్ డిపిఓ వై.దోసి రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి కె.ఎస్.వి నాగలింగచార్యులు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కె.మురళీకృష్ణ, జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఏ.రఘునాథ్ బాబు, జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి కె.గంగాధర్ రావు, డ్రైన్స్ ఈ ఈ సి.హెచ్ సత్యనారాయణ, ఫారెస్ట్ రేంజ్ అధికారి కె.వి.రామలింగా చార్యులు, ఆకివీడు, గణపవరం కాళ్ల, ఉండి, పెంటపాడు,మండలాల తాసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు

# ఒకే చోట ఒకే ప్రాంతంలో ఎంపీ ఉండగా మరో పార్లమెంటు సభ్యుడిని ఎంపిక చేయటం అరుదైన విషయం

**- కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ కు చేదోడువాదోడుగా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తా**
**-రాజ్యసభకు కొత్తగాఎంపికైన పాక సత్యనారాయణ ప్రకటన.**
**- పాకా కు రాజ్యసభ ఇవ్వటం ఓ సంచలనం: బిజెపి జిల్లా అధ్యక్షురాలుశ్రీదేవి వ్యాఖ్య**

భీమవరం, మే 23: శ్రీ చక్ర ఒక ప్రాంతంలో ఒకే చోట భారతీయ జనతా పార్టీ ఒక పార్లమెంటు సభ్యుడు ఉండగా, ఇంకో పార్లమెంటు సభ్యుడు ఎంపిక అనేది చాలా ఆశ్చర్యం కలిగించే విషయం... అని రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎంపికైన బిజెపి సీనియర్ నాయకులు పాక వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. నర్సాపురం పార్లమెంటుకు శ్రీనివాసు వర్మ విషయాన్ని ప్రస్తావిస్తూ... భౌగోళికంగా మేమిద్దరము ఒకే ఊరికి చెందిన వాళ్ళమే తప్ప...అయితే తాను యావదాంధ్ర ప్రదేశ్ అంతటా పనిచేస్తున్న విషయం పార్టీ అధిష్టానానికి తెలుసన్నారు.భీమవరం లోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా బిజెపి అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవితో కలిసి శుక్రవారం నాడు తొలిసారి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. తన ఎంపిక అంశాలతో పాటు ఈనెల 28న ప్రమాణ స్వీకారం చేస్తున్న విషయం కూడా ఆయన ప్రకటించారుతనను రాజ్యసభకు అరుదైన ఎంపికచేయటం వల్ల భౌగోళికంగా పార్టీకికలిసి వచ్చే విధంగా, మా ప్రాంత అభివృద్ధిలో లోక్సభ సభ్యుడు మంత్రి శ్రీనివాస్ వర్మ కు తాను కూడా చేదోడు వాదోడుగా ఉండటానికి ఈ ప్రాంతం నుంచే అవకాశం కలగడం ద్వారా ఎక్కువ అభివృద్ధి చేయడానికి వీలు కలుగుతుందని పాక అన్నారు. ఇలా కేంద్రంలో రెండు సభల నుంచి కూడా ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం అవకాశం కలగడం ద్వారా అనేక అభివృద్ధి అంశాలు, ఈ రాష్ట్రానికి చెందిన అంశాలను కూడా ప్రస్తావించడానికి వీలు కలుగుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్ నుంచి ఖాళీగా ఉన్న రాజ్యసభ సీటును ఎన్డీఏ కూటమిలో భాగంగా భారతీయ జనతా పార్టీకి కేటాయించి, దానిని తనకు కేటాయించడం ద్వారా ఆంధ్రప్రదేశ్లో బిజెపి విధానం ఎలా ఉందో స్పష్టంగా చేసిందని పాక పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్ర, కేంద్ర భారతీయ జనతా పార్టీల కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు.రెండు స్పష్టమైన విధానాలను భారతీయ జనతా పార్టీ తెలియజేసిందని, ఇందులో ఒకటికష్టపడి పని చేసే కార్యకర్తకు గుర్తింపు ఇవ్వగలిగిన సత్తా కలిగిన పార్టీ అని, రెండోదిఒక వెనుకబడిన తరగతుల




కు చెందిన నాయకుడికి గుర్తింపు ఇస్తూ... సముచిత స్థానం కల్పించిన పార్టీగా నిరూపించుకుందన్నారు. ఇలా బిజెపినా ఎంపిక ద్వారా సమాజానికి పార్టీ ఈ రెండు సంకేతాలు స్పష్టంగా ఇచ్చిందన్నారు.దేశంలో అత్యున్నత పదవిగా భావించే రాజ్యసభకు ఎంపిక చేసే వారిని కులమతాలు చూడకుండా పార్టీకి నిబద్ధత క్రమశిక్షణ ఆధారంగానే కాకుండా విషయాల పట్ల అవగాహన ఇలా అన్నిటిని ప్రామాణికంగా తీసుకుని, ఈ పదవిని కి నన్ను ఎంపిక చేసిందన్నారు.నాలుగు సార్లు ఆంధ్రప్రదేశ్లో ఎన్నికలు మేనిఫెస్టో డాట్ ఇన్ కమిటీలో మెంబర్గా ఉన్న కారణంగా, అనేక సందర్భాల్లో రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో ముసాయిదా తీర్మానాలను ప్రవేశపెట్టిన అంశాలను పరిగణలోకి తీసుకోవటం,వ్యవసాయం, వ్యవసాయ ఆధార ఆదాయం వ్యయం, అనేక పరిశ్రమలకు సంబంధించి విషయాలను సృజిస్తూఅనేక ప్రాంతాలలోమౌలిక వసతుల కల్పన, వంటి ఆలోచనలు అన్నిటిని క్రోడీకరించి ఇలా అన్ని అంశాలను పరిశీలించి తన ఎంపికకు అవకాశం కల్పించారన్నారు. తన ఎంపిక విషయంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నట్లు చెప్పారు.కూటమి ధర్మాన్ని పాటిస్తూ, కూటమిని బలోపేతం చేసే పనిలో భాగంగా రాష్ట్రంలో అభివృద్ధి విషయంలో తన వంతు పాత్ర పోషిస్తానని చెప్పారు. తన ఎంపికపై ఇది ఒక అనుపోజుడు కాండేట్గా.. అంటే ఇంకొకరు ఎవరు నామినేషన్ వేయకుండా, తన ఎంపిక ఏకగ్రీవానికి అవకాశం కల్పించారు అన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తో పాటు ఈ రాష్ట్రం నుండి పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించే సభ్యులు, రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించే ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు అందరి నుంచి ఒకే ఒక్క పేరు తన పేరు ప్రతిపాదించడం చూస్తే తన వచ్చిన పదవి కంటే అందరి మనసును గెలిచిన ఆనందం తనకు మిగిలింది అన్నారు. ఇటువంటి ఏకాభిప్రాయం ఇటువంటి ఏక ఆలోచన ఈర్ష్య ద్వేషం అసూయలకు దూరంగా, ఒక పేరే ఖరారు చేసి,ఉత్తమమైన సాంప్రదాయాలతో కూడుకున్నటువంటి, విలువలతో నడిచే రాజకీయాలసంస్కృతి ఆంధ్రప్రదేశ్లో భారతీయ జనతా పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.28వ తేదీన 12.30 గంటల తరువాత నా ప్రమాణస్వీకారానికి ఉపరాష్ట్రపతి అవకాశంరాజ్యసభ సభ్యుడిగా నా ప్రమాణస్వీకారం 28వ తేదీన 12.30 గంటల తరువాత ఉపరాష్ట్రపతి అవకాశం కల్పించాలని పాక తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రోటోకాల్ ను గౌరవిస్తూ ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. దృష్టిలో ఉంచుకుని మొత్తం ఆ రోజున 10 మంది ప్రమాణస్వీకారానికి అవకాశం కల్పించారని, ఈ కార్యక్రమానికి ఢిల్లీ వెళుతున్నానని పాక సత్యనారాయణ పేర్కొన్నారు.పాకా సత్యనారాయణకు రాజ్యసభ ఇవ్వటం ఓ సంచలనం: బిజెపి జిల్లా అధ్యక్షురాలుశ్రీదేవిబిజెపి పార్టీ అధిష్టానం సీనియర్ నాయకులు పాక వెంకట సత్యనారాయణ కు ఏకగ్రీవంగా రాజ్యసభ సీటు ఇవ్వటం ఓ సంచలనమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి అన్నారు. ఆయన పార్టీ కి 45 సంవత్సరాలుగా సేవలందిస్తూ అంకితభావంతో పనిచేశారని అన్నారు. పార్టీ కోసం నిబద్ధతతో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు ఎలా గుర్తింపు ఉంటుందో అనేది పాకాకు రాజ్యసభ ఇవ్వటం ద్వారా నిరూపితమైందన్నారు. ఇప్పటికే భూపతిరాజు శ్రీనివాస వర్మకు మంత్రి పదవి కూడా ఇవ్వటం.. వీరిద్దరూ నర్సాపురం పార్లమెంటు నియోజకవర్గానికి ఆదర్శమన్నారు. ఇలా ఇద్దరికీ భీమవరం ప్రాంతంలో పదవులు రావడం కార్యకర్తల్లో చాలా ఉత్సాహాన్ని పెంచిందని, చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు.ఈనెల 28వ తేదీన రాజ్యసభ సభ్యునిగా ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా పార్టీలో పండగ వాతావరణం నెలకొన్నది అన్నారు. జిల్లా పార్టీ తరపున ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు శ్రీదేవి పేర్కొన్నారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు అల్లూరి సాయి దుర్గరాజు ,కోమటి రవికుమార్ , జిల్లా మాజీ అధ్యక్షుడు నారిన తాతాజీ, భారతీయ జనతా పార్టీ పట్టణ తూర్పుగా భాగం అధ్యక్షుడు అడబాల శివ, అధ్యక్షుడు వబిలిశెట్టి ప్రసాదరావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అల్లూరి పద్మ వర్మ, పట్టణ మాజీ అధ్యక్షుడు కాగిత సురేంద్ర, బిజెపి కృష్ణా జిల్లా ఇన్చార్జి ఉన్నమట్ల కపర్తి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు ఇంజేటి వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పెదప్రోలు రాఘవులు, ఓబీసీ జిల్లా మోర్చా అధ్యక్షుడు పుల్లాజి, తోట గంగరాజు ,లీగల్ సెల్ కన్వీనర్ గంగుల ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

- × 31 అభివృద్ధి పనులకు మంత్రి టీజీ భరత్ శంకుస్థాపనలు
- × 19 వార్డుల్లో రూ.12.28 కోట్లతో మౌలిక వసతుల కల్పన
- × వైజాగ్ తరహా కర్నూలును తీర్చిదిద్దుతాం
- × దశాబ్దాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి
- × యస్.ఏ.పి. క్యాంపులో బైపాస్ నిర్మాణానికి శంకుస్థాపన









కర్నూలు, మే 23 (శ్రీచక్ర): నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ టీజీ భరత్ అన్నారు. శుక్రవారం ఆయన కర్నూలు నియోజకవర్గ పరిధిలోని 19 వార్డుల్లో రూ.12.28 కోట్ల వ్యయంతో 31 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. 1వ వార్డులో రూ.45 లక్షలతో, 3వ వార్డు రూ.40 లక్షలతో, 6వ వార్డులో రూ.35 లక్షలతో, 10వ వార్డులో రూ.30 లక్షలతో, 14, 15వ వార్డుల్లో రూ.45 లక్షలతో, 16వ వార్డులో రూ.18.50 లక్షలతో, 8, 14 వార్డుల్లో రూ.15 లక్షలతో, 15వ వార్డులో రూ.30 లక్షలతో, 13వ వార్డులో రూ.2.22 కోట్లతో, 18వ వార్డులో రూ.15 లక్షలతో, 23, 24వ వార్డుల్లో రూ.50 లక్షలతో, 23వ వార్డులో 1.74 కోట్లతో, 43వ వార్డులో రూ.20 లక్షలతో, 44, 45వ వార్డుల్లో రూ.50 లక్షలతో 48వ వార్డులో రూ.95 లక్షలతో, 49వ వార్డులో రూ.70 లక్షలతో, 42వ వార్డులో రూ.85 లక్షలతో, 46వ వార్డులో రూ.1.30 కోట్లతో సిసి రహదారులు, డ్రైనేజీ కాలువలు, మరుగుదొడ్లు, ఫుట్‌పాత్‌లు, తదితర అభివృద్ధి పనులు అదేవిధంగా రూ.15 లక్షలతో రాజ్‌విహార్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయ ప్రదేశాలలో ఎయిర్ క్వాలిటీ డిస్ప్లే బోర్డుల ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగరంలో ప్రధానంగా రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, వైజాగ్ తరహాలో కర్నూలు నగరం ఉండేలా అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటీవల కాంట్రాక్టర్లతో చర్చించి వారి సమస్యలు కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చామని, ప్రగతిని పరుగులు పెట్టించేందుకు అందరూ కలిసి రావాలని కోరారు. శంకుస్థాపన చేసిన ప్రతి ఒక్క అభివృద్ధి నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించామన్నారు. అశోక్ నగర్ రైల్వే బ్రిడ్జి వద్ద వర్షం పడితే నీరు నిలిచే సమస్యను శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. నగరంలో అధికంగా ట్రాఫిక్ ఉండే బళ్లారి చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు ఎస్ఏపి క్యాంపు మీదుగా రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, దీని ద్వారా హైదరాబాద్ నుండి వచ్చే వాహనాలు యస్.ఏ.పి. క్యాంపు మీదుగా కొత్త బస్టాండ్ చేరుకోవచ్చన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసాన్ని సరి చేసుకుంటూ చేసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌ను రూ.2700 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ఓర్వకల్లు నుండి విజయవాడకు విమానసౌకర్యం కల్పించాలని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడును, ఇండిగో కంపెనీ ప్రతినిధిను కోరగా, వారు సానుకూలంగా స్పందించి జూన్ 2 నుండి విమానం సర్వీసులను ప్రారంభిస్తామని చెప్పడం ఉమ్మడి జిల్లా ప్రజలు సంతోషించదగ్గ విషయమన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులో భవిష్యత్తులో ఎన్నో పరిశ్రమలు వస్తాయన్నారు. 14 వేల కోట్లతో సెమీ కండక్టర్ల కంపెనీ, ఎలక్ట్రానిక్ వాహనాలు తయారీ కంపెనీ రాబోతున్నాయన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాజధానికి కచ్చితంగా విమాన సౌకర్యం ఉండాలన్న ఉద్దేశ్యంతో విమాన సర్వీసుల కోసం బలంగా కృషి చేశానన్నారు. రానున్న రోజుల్లో కర్నూలు - విజయవాడకు విమాన సర్వీసు ప్రతిరోజూ నడిపేలా కృషి చేస్తామన్నారు. దీంతో పాటు రెండు పైలట్ ట్రైనింగ్ సెంటర్లు కూడా వచ్చాయన్నారు. ఇండియాలో పైలట్లు తక్కువ సంఖ్యలో ఉన్నారని, ఈ రంగంలో రాణించేందుకు యువత ముందుకు రావాలని ఆయన కోరారు. అనంతపురం నుండి కర్నూలు వరకు మెగా ఇండస్ట్రియల్ కారిడార్ చేసేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. రాయలసీమ రానున్న రోజుల్లో ఎంతో అభివృద్ధి చెందబోతుందన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున వస్తాయన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరాభివృద్ధికి నగరపాలక సాధారణ నిధులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సైతం విజయవంతంగా సద్వినియోగం చేసుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు. మొత్తం రూ.12.28 కోట్ల వ్యయంతో 31 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని, ఇందులో 11 పనులకు రూ.3.59 కోట్లను సాధారణ నిధుల నుండి, మరో 11 పనులకు రూ.5.84 కోట్లను యన్‌క్యాప్ నిధులు, ఇంకో 9 పనులను 15వ ఆర్థిక సంఘం నుండి రూ.2.82 కోట్ల నిధులను ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. నగరంలో అత్యవసర పనులకు ప్రాధాన్యతనిస్తూ, నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కురుబ పరమేష్, షాజహాన్, నిలోఫర్, పుల్లమ్మ, జకీయా అక్సారి, విజయలక్ష్మి, శ్రీనివాసరావు, శివమ్మ, విజయకుమారి, రమనమ్మ, మాణిక్యమ్మ, మల్లికా బేగం, ఇంచార్జీ యస్ఈ శేషసాయి, ఎంఈ సత్యనారాయణ, డిఈఈ క్రిష్ణలత, శ్రీనివాస్ రెడ్డి, గిరిరాజు, గంగాధర్, మనోహర్ రెడ్డి, ట్రైనీ ఏఈ మహేష్, స్వాతి, రామ్మోహన్, ఖాసిం, గోవింప్ప, తదితరులు పాల్గొన్నారు.

# కరోనా ఆంక్షలు...

విజయవాడ, మే 23,దేశంలో కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. దక్షిణాది రాష్ట్రాల్లో కోవిడ్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ఏపీలో కోవిడ్ నియంత్రణ కోసం చేపట్టాల్సిన చర్యలపై మార్గదర్శకాలను వైద్య ఆరోగ్య శాఖ జారీ చేసింది. కోవిడ్ కేసులు పెద్ద సంఖ్యలో నమోదవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. దక్షిణాది రాష్ట్రాల్లో కోవిడ్ కేసులు నమోదు అవుతుండటంతో ముందస్తు చర్యలు చేపట్టింది.దేశంలో మళ్లీ కోవిడ్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ఆరోగ్య శాఖ ప్రజలకు పలు సూచనలు జారీ చేసింది. ఆరోగ్య శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రార్థన సమావేశాలు, సామాజిక సమావేశాలు, పార్టీలు, బహిరంగ కార్యక్రమాలు వంటి అన్ని సామూహిక సమావేశాలను తక్షణం నిలిపి వేయాలని పేర్కొన్నారు.రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్‌లు, విమానాశ్రయాలలో అన్ని అూఎఆ-19 ప్రవర్తన నియమావళి పాటించాలని స్పష్టం చేశారు. వృద్ధులు (60 ఏళ్లు పైబడిన వారు) గర్భిణీ స్త్రీలను ఖచ్చితంగా ఇంటి లోపలే ఉండాలని సూచించారు.మంచి పరిశుభ్రతను పాటించాలని-క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవడం, దగ్గు/తుమ్ములు వచ్చినప్పుడు నోటిని కప్పి, పదేపదే ముఖాన్ని తాకడం వంటి పనులు చేయొద్దని సూచించారు. ప్రమాదకర ప్రాంతాలలో మాస్కులు ధరించాలని, రద్దీ ప్రదేశాలు, తక్కువ గాలి ప్రసరణ ఉన్న ప్రదేశంలో ఉంటే, మాస్క్ ధరించడం ద్వారా వైరస్ వ్యాప్తిని తగ్గించడంలో సహాయ పడుతుందని సూచించారు.కోవిడ్ సంబంధిత లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షించుకోవాలని-అూఎఆ-19 కేసులను ముందుగానే గుర్తించడంలో నిర్ధారణ పరీక్ష కీలకంగా ఉంటుందన్నారు. కోవిడ్ ప్రభావిత దేశాలకు ప్రయాణించిన వ్యక్తికి పరీక్షలు చేయించుకోవాలని, సాధారణ లక్షణాలలో లక్షణాలు వ్యక్తిని బట్టి మారుతూ ఉంటాయని తేలికపాటి నుండి మితమైన లక్షణాలలో జ్వరం, చలి, దగ్గు, అలసట, గొంతు నొప్పి, రుచి లేదా వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాలు లేదా శరీర నొప్పులు, ముక్కు కారటం లేదా ముక్కు దిబ్బడ, వికారం, వాంతులు లేదా విరేచనాలు ఉంటాయి.ఇలాంటి లక్షణాలు గమనించినట్లయితే నిర్ధారణ మరియు చికిత్స కోసం సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని సూచించారు.అనారోగ్యంగా ఉంటే ఇంట్లోనే ఉండాలని ఇతరులను సంప్రదించకుండా ఉండటం ద్వారా ఇతరులను కోవిడ్ బారిన పడకుండా కాపాడొచ్చని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.ఆరోగ్య శాఖ ద్వారా వ్యాధి నిర్ధారణ పరీక్షలతో 24/7 ల్యాబ్‌లతో మాస్క్, ఖఖఇ కిట్, ట్రిపుల్ లేయర్ మాస్కులను తగినంత పరిమాణంలో ఉంచుకోవాలని సూచించారు.

# నందిగం భార్య ఆడియో వైరల్

గుంటూరు, మే 23, ఆలూ లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టు ఉంది ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల పరిస్థితి. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. ఇంకా కూటమికి నాలుగేళ్ల పదవీకాలం ఉంది. అయితే 2029 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది తామేనంటూ వైయస్సార్ కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరికొందరైతే పలానా పదవి తమదేనంటూ చెప్పుకొస్తున్నారు. మరోవైపు నేతల భార్యలు సైతం పెద్ద పెద్ద పదవులు తమ వేనంటూ బాహటంగా చెబుతున్నారు. అసలు రాజకీయాలతో సంబంధం లేని వారు సైతం ఇటువంటి వ్యాఖ్యలు చేస్తుండడం విశేషం. అయితే తాజాగా మాజీ ఎంపీ నందిగాం సురేష్ భార్య బేబీ లత అయితే.. తనను హోం మంత్రి వైరల్ అవుతోంది. తీవ్ర చర్చకు దారితీస్తోంది.బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ ఇటీవల అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనను ఓ హత్య కేసులో అరెస్టు చేశారు. సుమారు మూడు నెలల పాటు ఆయన గుంటూరు జైల్లోనే గడిపారు. మొన్న ఆ మధ్యన బెయిల్ పై విడుదలయ్యారు. బయటకు రాలేదు. ఆయన అరెస్ట్ అయిన తర్వాత తరచూ జైలుకు రావడం, బెయిల్ ప్రయత్నాలు చేయడం వంటివి చేస్తూ వస్తున్నారు. అయితే ఆమె ఓ మహిళ న్యాయవాదితో చేసిన సంభాషణ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వచ్చే ఎన్నికల్లో తప్పకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని.. మీరు హోం అలానే అంటున్నారని.. అలా అనడం చాలా ఆనందంగా ఉందని బేబీ లత బదులు ఇవ్వడం విశేషం.మాజీ ఎంపీ సురేష్ తరపున ఆయన కేసులను వాదిస్తున్న ఓ మహిళా న్యాయవాది ఇటీవల ఆయన భార్య బేబీ లతకు ఫోన్ చేశారట. ఈ సందర్భంగా వారి మాటల మధ్యలో ఈసారి సురేష్ బదులుగా బేబీ లతకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తారని.. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రాష్ట్ర హోం మంత్రి అవుతారంటూ ఆ న్యాయవాది చెప్పినట్లు ఆ ఆడియో లో ఉంది.

# వినూత్న కార్యక్రమాలతో పవన్

గుంటూరు, మే 23, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జనంలోకి వెళ్లాలంటే కొంత ఇబ్బందులు తప్పవు. ఆయన ఇతర రాజకీయ నేతలు తరహా కాదు. సినీ హీరో కావడంతో పాటు లక్షలాది మంది అభిమానులు ఉండటంతో పవన్ కల్యాణ్ అంత సులువుగా జనంలోకి వెళ్లలేరు. ఏదైనా బహిరంగ సభలు, రోడ్ షోలకు మాత్రమే పరిమితమవుతారు. పాదయాత్ర వంటివి చేయాలన్నా ఆయనకు భద్రతాపరమైన ఇబ్బందులు తలెత్తుతాయి. వాహనంపై ఉన్నప్పటికీ అభిమానులు పోలీసు వలయాన్ని ఛేదించుకుని మరీ వచ్చి రచ్చ చేయడం అనేకసార్లు చూశాం. అభిమానుల తాకిడిని తట్టుకోవడం కూడా పవన్ కల్యాణ్ కు కష్టంగా మారి జనంలోకి రావడం అంటే పవన్ భయపడిపోతున్నారు. పవన్ కల్యాణ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలను చేపట్టిన నాటి నుంచి అభివృద్ధి కార్యక్రమాలపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను ప్రత్యేకంగా వినియోగించుకోవడమే కాకుండా, తనకున్న పలుకుబడితో నిధులు తీసుకు రావడంతో గ్రామీణ రహదారులు మాత్రమే కాకుండా గిరిజన ప్రాంతాల్లో దశాబ్దాల నుంచి రోడ్డు సౌకర్యం లేక అల్లాడుతున్న ఏజెన్సీ ఏరియాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టారు. స్వయంగా గిరిజన ప్రాంతాలను దర్శించి వారితో చర్చించి సమస్యలను అడిగి తెలుసుకుని మరీ పరిష్కారం చేసే దిశగా పవన్ కల్యాణ్ అడగులు వేస్తున్నారు. ఒక్క గిరిజన ప్రాంతాలకు మాత్రమే నేరుగా పవన్ కల్యాణ్ జనంలోకి వెళుతున్నారు. పంచాయతీలకు నిధులు మంజూరు చేయించి పల్లె పండగ పేరుతో ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ పంచాయతీ పరిథిలో ఉన్న సమస్యలను సర్పంచ్ తో



పాటు గ్రామ కమిటీలు కూర్చుని పరిష్కరించుకునేందుకు వీలుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పంచాయతీలకు ప్రభుత్వం చేత నిధులు విడుదల చేయించి విద్యుత్తు బకాయిలతో పాటు, రహదారులు, మంచినీటి సౌకర్యం వంటివి కల్పించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడింది. గత వైసీపీ పాలనలో పంచాయతీలను నిర్వీర్యం చేయడంతో సర్పంచ్ లు అప్పుల పాలయ్యారు. దీంతో పవన్ కల్యాణ్ పట్టుబట్టి మరీ చంద్రబాబు నాయుడును ఒప్పించి నిధులను పంచాయతీలకు విడుదల చేయించి పల్లె పండగను నిర్వహించారు. మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మన ఊరు-మాటామంతీ పేరుతో ముఖాముఖి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకునే ప్రయత్నంలో భాగంగా పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నేడు శ్రీకాకుళం జిల్లా రావివలస ప్రజలతో పవన్ కల్యాణ్ ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. మన ఊరు-మాటామంతీ కార్యక్రమం జరగనుంది. టెక్కలిలోని థియేటర్ ఇందుకు వేదిక కానుంది. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని తమ సమస్యలను నివేదించవచ్చు. అక్కడికక్కడే సమస్యలన పరిష్కరించేలా పవన్ కల్యాణ్ ప్లాన్ చేశారు. పవన్ కల్యాణ్ ప్రజల్లోకి వెళ్లకుండా ప్రత్యామ్నాయ మార్గం ద్వారా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడం శుభపరిణామమని అంటున్నారు.

# నోరు తెరుస్తున్న సీనియర్లు...

కాకినాడ, మే 23,తెలుగుదేశం పార్టీలో అక్కడక్కడ అసంతృప్తులు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మంత్రి పదవులు ఆశించి భంగపడ్డ సీనియర్ ఎమ్మెల్యేలు నోరు తెరుస్తున్నారు. తమ మనసులో ఉన్న మాటను బయట పెడుతున్నారు. ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు తెలుగుదేశం పార్టీ మహానాడు కడపలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మినీ మహానాడులు నిర్వహించాలని పార్టీ హైకమాండ్ ఆదేశించింది. ఈ తరుణంలో తూర్పుగోదావరి జిల్లా టిడిపి మినీ మహానాడులో ఆ పార్టీ నేతలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా జనసేనతో వస్తున్న సమస్యలను ప్రస్తావించారు. ప్రధానంగా పార్టీ ముఖ్య నేత జ్యోతుల నెహ్రూ చేసిన కామెంట్స్ ఇప్పుడు సంచలనంగా మారాయి.జనసేనకు అగ్ర తాంబూలం.. తూర్పుగోదావరి జనసేనకు పట్టున్న జిల్లా. ఆపై పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. డిప్యూటీ సీఎం గా సైతం ఉన్నారు. అందుకే అక్కడ జనసేనకు ఎనలేని ప్రాధాన్యం దక్కుతోంది. నామినేటెడ్ పదవుల్లో సైతం పెద్దపీట వేస్తున్నారు. జనసేనతో పోల్చుకుంటే టిడిపికి అక్కడ అవకాశాలు తగ్గాయి. దీనిని అక్కడ టిడిపి శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. ముఖ్యంగా ద్వితీయ శ్రేణి నాయకత్వం తీవ్ర అసంతృప్తితో ఉంది. వారు నేరుగా ఎమ్మెల్యేల వద్ద తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలు సైతం కలవరపాటుకు గురవుతున్నారు.ఈ క్రమంలో తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించిన మహానాడు కాకినాడలో జరిగింది. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అయితే తన మనసులో ఉన్న ఆవేదనను బయటపెట్టారు. కాకినాడ జిల్లాలో పదవులు ఏ పార్టీకి వెళ్లాయో ఆలోచించాలని సూచించారు. మెజారిటీ ఉన్న తెలుగుదేశం పార్టీ పరిస్థితి ఏంటో ఆలోచించాలని వ్యాఖ్యానించారు. ఇటీవల జనసేనకు చెందిన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబుకు రెండు పదవులు ఇచ్చారు. పేరు పెట్టకుండా దానిని ప్రస్తావిస్తూ ఒక వ్యక్తికి రెండు పదవులు అవసరమా అని ప్రశ్నించారు. పార్టీ నిర్ణయాల వల్ల టిడిపి నిర్వీర్యం అయిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ఎన్నాళ్ళు ఉంటుంది.. పార్టీ ఆవిర్భావం తర్వాత ఎన్ని పార్టీలతో పొత్తు పెట్టుకోలేదని చెప్పుకొచ్చారు. ఎన్నిసార్లు బయటకు రాలేదు అంటూ వ్యాఖ్యానించారు. టిడిపి తో పొత్తు వల్ల కమ్యూనిస్టు పార్టీలు నిర్వీర్యం అయిపోయాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. అదే పరిస్థితి టిడిపికి రాకుండా చూడాలని జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. అయితే గత కొద్దిరోజులుగా జ్యోతుల నెహ్రూ పార్టీ పై అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నారు. అందులో భాగంగానే ఈ కామెంట్స్ చేసి ఉంటారన్న అనుమానాలు ఉన్నాయి.ఇంకోవైపు కాకినాడ టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ చేసిన కామెంట్ సైతం సంచలనంగా మారాయి. కాకినాడ రూరల్ నియోజకవర్గానికి టిడిపి ఇన్చార్జ్ ప్రకటించక పోవడాన్ని తప్పుపట్టారు. ఆ నియోజకవర్గంలో జనసేనకు భారీ మెజారిటీ లభించడం వెనుక టిడిపి కార్యకర్తలు ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కార్యకర్తలను కాపాడుకో లేకపోతే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని కూడా వ్యాఖ్యానించారు.

# భూమా...గీతా దాటేస్తోందా...

కర్నూలు, మే 23 ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. క్రమశిక్షణతో ఉండాలని సూచిస్తున్నారు.వివాదాస్పద నియోజకవర్గాలపై టిడిపి నాయకత్వం దృష్టిపెట్టిందా? అక్కడ ఎమ్మెల్యేలతో నష్టం జరుగుతోందని గుర్తించిందా? అందుకే దిద్దుబాటు చర్యలకు దిగనుందా? వారి స్థానంలో ఇంచార్జ్ లకు బాధ్యతలు అప్పగించనుందా? అంటే అవును అనే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి తీవ్ర నష్టం జరుగుతున్న నియోజకవర్గాలపై టీడీపీ హై కమాండ్ దృష్టి పెట్టినట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా 11 అసెంబ్లీ నియోజకవర్గాలలో కొత్త ఇన్చార్జిలను నియమించడానికి కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇందులో ఎక్కువగా రిజర్వుడ్ నియోజకవర్గాలు ఉండడం విశేషం.ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. క్రమశిక్షణతో ఉండాలని సూచిస్తున్నారు. అయినా సరే కొందరు ఎమ్మెల్యేల తీరులో మార్పు రావడం లేదు. ఈ క్రమంలోనే కఠిన చర్యలకు దిగుతున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా తిరువూరు, రైల్వే కోడూరు, రాజంపేట, సింగనమల, ఆళ్లగడ్డ నియోజకవర్గాలు ఈ జాబితాలో ఉన్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఈ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తరచు వివాదాల్లో చిక్కుకోవడం పార్టీకి మైనస్ గా మారింది. అందుకే చాలాసార్లు హెచ్చరించినా.. ఫలితం లేకపోవడంతో వారి స్థానంలో ఇన్చార్జిలను తెస్తారని తెలుస్తోంది. అదే జరిగితే విభేదాలు మరింత ముదరడం ఖాయం.నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలోఎమ్మెల్యే అఖిల ప్రియ పరిస్థితి మరింత వివాదంగా మారుతోంది. ఇక్కడ సొంత పార్టీ శ్రేణులే ఆమె తీరును వ్యతిరేకిస్తున్నారు. అందుకే సీఎం చంద్రబాబు తో పాటు మంత్రి లోకేష్ ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఇక్కడ టిడిపి సమన్వయకర్తగా చింతకుంట శ్రీనివాసరెడ్డి నియమించడానికి నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. శ్రీనివాస్ రెడ్డికి రాజకీయ నేపథ్యం ఉంది. ఈయన తాత సిపి తిమ్మారెడ్డి గతంలో ఎమ్మెల్యేగా పనిచేశారు. ఎమ్మెల్యే అఖిలప్రియ కు సమీప బంధువు కూడా. అఖిల ప్రియ తీరు రోజురోజుకు వివాదంగా మారడంతో.. ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని చూసుకోవాలని టిడిపి హై కమాండ్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అందులో ఇటీవల కాలంలో చికెన్ సెంటర్ ల నుంచి కూడా అఖిలప్రియ అనుచరులు కమీషన్లు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు టిడిపి ప్రతిష్టను మరింతఇబ్బందుల్లో పెట్టాయి. స్థానిక పార్టీ శ్రేణులు సైతం అఖిలప్రియ తీరుపై హై కమాండ్కు ఎప్పటికప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ క్రమంలో టిడిపి పెద్దలు అక్కడ నాయకత్వం మార్పుతోనే వ్యతిరేకత తగ్గించుకోవాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.




# ఆరెంజ్ ఆర్మీ చేతిలో ఆర్‌సీబీ భవితవ్యం..?



ఐపీఎల్ 2025 సీజన్‌లో మరో బ్లాక్‌బాస్టర్ మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. లక్నో వేదికగా నేడు(శుక్రవారం) జరిగే మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్ గెలిచి టాప్-2 ప్లేస్‌ను ఖరారు చేసుకోవాలని ఆర్‌సీబీ భావిస్తుంది. మరోవైపు ఆరెంజ్ ఆర్మీ పరువు కోసం పాకులాడుతోంది. గత మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌ను ఓడించి ఆ జట్టు ప్లే ఆఫ్స్ అవకాశాలను దెబ్బతీసిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఇప్పుడు ఆర్‌సీబీ టాప్-2 అవకాశాలను గల్లంతు చేయాలనుకుంటుంది. ఈ క్రమంలోనే ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ప్రస్తుతం ఆర్‌సీబీ 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలు ఓ మ్యాచ్ రద్దుతో 17 పాయింట్స్‌తో రెండో స్థానంలో కొనసాగుతోంది. సన్‌రైజర్స్‌పై విజయం సాధిస్తే 19 పాయింట్స్‌తో టేబుల్ టాపర్‌గా నిలుస్తోంది. అప్పుడు లాస్ట్ మ్యాచ్ గెలిచినా.. రద్దయినా టాప్-2 ప్లేస్ ఖరారవుతోంది. ఓడితే మాత్రం ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. రెండు మ్యాచ్‌లు గెలిస్తే మాత్రం ఏ జట్టుతో సంబంధం లేకుండా 21 పాయింట్లతో ఆర్‌సీబీ టాప్-2లో నిలుస్తోంది. ఈ క్రమంలోనే ఆరెంజ్ ఆర్మీ చేతిలో ఆర్‌సీబీ భవితవ్యం ఉందని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. రెండు మ్యాచ్‌లు ఓడితే మాత్రం 17 పాయింట్స్‌తో టాప్-2 ప్లేస్ కోల్పోతుంది. ఒక మ్యాచ్ గెలిస్తే 19 పాయింట్స్ నిలుస్తుంది. కానీ గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్ తమ తదుపరి మ్యాచ్‌ల్లో ఓడిపోవాల్సి ఉంటుంది.ఈ సీజన్‌లో ఆర్‌సీబీ, సన్‌రైజర్స్ తొలి పడుతున్నాయి. లీగ్ చరిత్రలో ఇరు జట్లు 25 మ్యాచ్‌లు ఆడగా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ 13 మ్యాచ్‌లు గెలిచింది. ఆర్‌సీబీ 11 గెలవగా.. మరో మ్యాచ్ ఫలితం తేలలేదు. గత సీజన్‌లో ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచాయి.

తుది జట్లు(అంచనా)

సన్‌రైజర్స్ హైదరాబాద్ : 1 ట్రావిస్ హెడ్, 2 అభిషేక్ శర్మ, 3 ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), 4 నితీష్ రెడ్డి, 5 హెన్రిచ్ క్లాసెన్, 6 అనికేత్ వర్మ, 7 అభినవ్ మనోహర్, 8 ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), 9 హర్షల్ పటేల్, 10 హర్ష్ దూబె, 11 ఇషాన్ మలింగ, 12 జయదేవ్ ఉనద్కట్.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: 1 ఫిల్ సాల్ట్, 2 విరాట్ కోహ్లీ, 3 మయాంక్ అగర్వాల్, 4 రజత్ పాటిదార్ (కెప్టెన్), 5 జితేష్ శర్మ (వికెట్ కీపర్), 6 రొమారియో షెపర్డ్, 7 టిమ్ డేవిడ్, 8 కృనాల్ పాండ్యా, 9 భువనేశ్వర్ కుమార్, 10 యష్ దయాల్, 11 లుంగి ఎంగిడి, 12 సుయష్ శర్మ.

# గెలికి మరీ తన్నించుకోవడం అంటే ఇదే.. సిరాజ్ భాయ్!

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. గుజరాత్ టైటాన్స్ స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్.. మరోసారి నోరు పారేసుకొని మూల్యం చెల్లించుకున్నాడు. లక్నో విధ్వంసకర బ్యాటర్ నికోలస్ పూరన్‌పై స్లెడ్జింగ్‌కు దిగాడు. సిరాజ్ కవ్వింపులకు స్పందించని పూరన్.. బ్యాట్‌తో బదులిచ్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. 'గెలికి మరీ తన్నించుకోవడం అంటే ఇదే.. సిరాజ్ భాయ్!'అని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.లక్నోసూపర్ జెయింట్స్ ఇన్నింగ్స్ సందర్భంగా సిరాజ్ వేసిన 16వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ నాలుగో బంతిని సిరాజ్ బౌన్సర్‌గా సంధించగా అంపైర్ వైడ్ ఇచ్చాడు. తర్వాతి బంతిని కూడా బౌన్సర్‌గా వేయడంతో పూరన్ వదిలేసాడు. ఆ తర్వాత పూరన్‌ను సిరాజ్ తన మాటలతో కవ్వించాడు. సిరాజ్ స్లెడ్జింగ్‌కు స్పందించని పూరన్.. మరుసటి రెండు బంతులను, 6, 4గా తరలించి తన బ్యాట్‌తో ఫ్లయింగ్ కిస్ ఇచ్చాడు. సిరాజ్ ఇలా స్లెడ్జింగ్‌కు దిగడం కొత్తేమి కాదు. తన మాటలతో బ్యాటర్లను రెచ్చగొట్టి.. వారి ఏకాగ్రతను దెబ్బతీయాలనే వ్యూహంలో భాగంగా సిరాజ్ ఇలా చేస్తుంటాడు. కొన్నిసార్లు సక్సెస్ అయినా.. మరికొన్ని సార్లు బ్యాటర్లకు బలయ్యాడు.ఈ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ 33 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లకు 235 పరుగులు చేసింది. మిచెల్ మార్ష్(64 బంతుల్లో 10 ఫోర్లు, 8 సిక్స్‌లతో 117) సెంచరీతో చెలరేగగా.. నికోలస్ పూరన్(27 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 56 నాటౌట్) హాఫ్ సెంచరీ సాధించాడు. గుజరాత్ బౌలర్లలో అర్షద్ ఖాన్, సాయి కిషోర్ చెరో వికెట్ తీసారు.అనంతరం గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 202 పరుగులు చేసి ఓటమిపాలైంది. షారుఖ్ ఖాన్(29 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 57) హాఫ్ సెంచరీతో పోరాడినా ఫలితం లేకపోయింది. శుభ్‌మన్ గిల్(20 బంతుల్లో 7 ఫోర్లతో 35), షెర్ఫెన్ రూథర్‌ఫోర్డ్(22 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 38) రాణించాడు. లక్నో బౌలర్లలో విల్ ఓ రూర్కీ(3/27) మూడు వికెట్లు తీయగా.. ఆవేశ్ ఖాన్(2/51), ఆయుష్ బదోని(2/4) రెండేసి వికెట్లు పడగొట్టారు. ఆకాశ్ సింగ్‌కు ఓ వికెట్ దక్కింది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకున్న లక్నో.. ఓదార్పు విజయాన్నందుకుంది.



# లక్నో జట్టును వీడటంపై రిషభ్ పంత్ ఏమన్నాడంటే..?

ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ దారుణంగా విఫలమయ్యాడు. రూ. 27 కోట్ల ఆల్‌టైమ్ రికార్డ్ ధరకు రిషభ్ పంత్‌ను లక్నో కొనుగోలు చేయగా.. అతను మాత్రం 12 మ్యాచ్‌ల్లో కేవలం 135 పరుగులు మాత్రమే చేశాడు. స్ట్రైక్‌రేట్ కూడా 100 లోపే ఉండటం గమనార్హం. హైప్రైజ్ ట్యాగ్ ఒత్తిడో ఏమో తెలియదు కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా పంత్ విఫలమయ్యాడు. అతని వైఫల్యం కారణంగా లక్నో సూపర్ జెయింట్స్ ప్లే ఆఫ్స్ చేరకుండా ఇంటి బాట పట్టింది.ఈ క్రమంలోనే రిషభ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ వదిలేస్తుందనే వార్తలు తెరపైకి వచ్చాయి. ముఖ్యంగా రిషభ్ పంత్ ఆటతీరుపై లక్నో ఓనర్ సంజీవ్ గోయెంకా అసంతృప్తిగా ఉన్నాడని, అతన్ని తదుపరి సీజన్‌లో కొనసాగించే ఉద్దేశం లేదని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. రిషభ్ పంత్‌కు రూ. 27 కోట్లు అనవసరమని కూడా లక్నో భావిస్తుందని ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై రిషభ్ పంత్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇవన్నీ ఫేక్ వార్తలని ఎక్స్ వేదికగా మండిపడ్డాడు.'ఫేక్ న్యూస్ కంటెంట్‌కు ఎక్కువ వ్యూస్ వస్తాయని నేను అర్థం చేసుకోగలను. కానీ ప్రతీదానితో నకిలీ వార్తలను సృష్టించవద్దు. ఒక ఎజెండాతో రాసే తప్పుడు వార్తల కంటే కొంచెం వివేకంతో నిజమైన వార్తలను ప్రచురించండి. సోషల్ మీడియాలో కాస్త బాధ్యతాయుతంగా, తెలివిగా ప్రవర్తించండి.'అని రిషభ్ పంత్ ట్వీట్ చేశాడు.గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ 33 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లకు 235 పరుగులు చేసింది. మిచెల్ మార్ష్(64 బంతుల్లో 10 ఫోర్లు, 8 సిక్స్‌లతో 117) సెంచరీతో చెలరేగగా.. నికోలస్ పూరన్(27 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 56 నాటౌట్) హాఫ్ సెంచరీ సాధించాడు. గుజరాత్ బౌలర్లలో అర్షద్ ఖాన్, సాయి కిషోర్ చెరో వికెట్ తీసారు.అనంతరం గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 202 పరుగులు చేసి ఓటమిపాలైంది. షారుఖ్ ఖాన్(29 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 57) హాఫ్ సెంచరీతో పోరాడినా ఫలితం లేకపోయింది. శుభ్‌మన్ గిల్(20 బంతుల్లో 7 ఫోర్లతో 35), షెర్ఫెన్ రూథర్‌ఫోర్డ్(22 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 38) రాణించాడు. లక్నో బౌలర్లలో విల్ ఓ రూర్కీ(3/27) మూడు వికెట్లు తీయగా.. ఆవేశ్ ఖాన్(2/51), ఆయుష్ బదోని(2/4) రెండేసి వికెట్లు పడగొట్టారు.



# పంజాబ్ కింగ్స్ జట్టులో వివాదం.. కోర్టుకెక్కిన బాలీవుడ్ నటి ప్రీతి జింటా..!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో పంజాబ్ కింగ్స్ సహ యజమాని, బాలీవుడ్ నటి ప్రీతి జింటా కోర్టును ఆశ్రయించారు. పంజాబ్ కింగ్స్ జట్టు యాజమాన్య సంస్థ కేపీహెచ్ డ్రీమ్ క్రికెట్ ప్రైవేట్ లిమిటెడ్ సహ డైరెక్టర్లు మోహిత్ బర్మన్, నెస్ వాడియాలకు వ్యతిరేకంగా ఆమె చండీగఢ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఏప్రిల్ 21న జరిగిన ఈజీఎం చట్టబద్ధత, సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కోర్టులో సవాల్ చేశారు. ఏప్రిల్ 21న జరిగిన ఈజీఎంలో మునీష్ ఖన్నాను కొత్త డైరెక్టర్‌గా నియమించిన విషయం తెలిసిందే. అయితే, సమావేశం నిర్వహణలో కంపెనీల చట్టం, 2013లోని నిబంధనలు, ఇతర సెక్రటేరియల్ నియామకాలు పాటించడంలో ప్రీతి జింటా పిటిషన్‌లో ఆరోపించారు. అయితే, ఏప్రిల్ 10న మెయిల్ ద్వారా సమాచారం అందించినప్పటికీ.. తాను లేవనెత్తిన అభ్యంతరాలను పట్టించుకోలేదని ఆరోపించారు.ప్రీతి జింటాతో పాటు మరో డైరెక్టర్ కరణ్ పాల్ సైతం సమావేశంలో పాల్గొన్నారు. ప్రీతితో పాటు కరణ్ సైతం మునీష్ కన్నా నియమాకాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అయినా మోహిత్ బర్మన్, నెస్ వాడియా మద్దతు సమావేశాన్ని కొనసాగించి.. తన నియామకాన్ని ఖరారు చేసినట్లు ప్రీతి తన ఫిర్యాదులో పేర్కొంది. ఏప్రిల్ 21న జరిగిన సమావేశం, అందులో తీసుకున్న నిర్ణయాలన్నింటిని రద్దు చేయాలని ప్రీతి కోర్టును కోరారు. మునీష్ ఖన్నా డైరెక్టర్‌గా వ్యవహరించకుండా నిరోధించాలని కోరారు. కేసు పరిష్కారమయ్యే వరకు తాను, కరణ్ పాల్ లేకుండా మునీష్ కన్నా ప్రేమయం లేకుండా కంపెనీ బోర్డు.. సర్వసభ్య సమావేశం నిర్వహించకుండా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ పరిణామం ఐపీఎల్ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఆటతీరు గురించి మాట్లాడుకుంటున్న అభిమానులు, ఇప్పుడు యాజమాన్య సంక్షోభం చర్చనీయాంశమైంది.

# ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్.. రేపు భారత జట్టును ప్రకటించనున్న బీసీసీఐ..!




ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌కు భారత జట్టును మే 24న (శనివారం) ప్రకటించే అవకాశాలున్నాయి. జూన్ 20న హెడింగ్లీలో సిరీస్‌తో భారత్ పర్యటనను ప్రారంభిస్తుంది. ఆ తర్వాత ఎడ్జ్‌బాస్టన్, లార్డ్స్, ఓల్డ్ ట్రాఫోర్డ్, ది ఓవల్‌లో మ్యాచులు జరుగనున్నాయి. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ముంబయిలో జరిగే విలేకరుల సమావేశంలోనే జట్టును ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు. మే 24న లేదంటే 25న ప్రకటిస్తారా? అన్నదానిపై కొంత గందరగోళం నెలకొంది. ఎక్కువగా శనివారమే జట్టును ప్రకటించే అవకాశం ఉందంటూ బీసీసీఐ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా తెలిపింది.అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ముందుగానే టెస్ట్ జట్టును ఎంపిక చేయాల్సి ఉంటుంది. కానీ, రోహిత్ శర్మ ఈ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించడం.. విరాట్ కోహ్లీ సైతం సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. ఇద్దరు సీనియర్లు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో టెస్ట్ జట్టు ఎంపికను రెండువారాల పాటు వాయిదా వేశారు. ప్రస్తుతం టెస్ట్ కెప్టెన్ రేసులో శుభ్‌మన్ గిల్ ముందున్నాడు. అయితే, జస్ప్రీత్ బుమ్రా, కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ సైతం రేసులో ఉన్నారు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ప్లేఆఫ్‌కు చేర్చి.. అందరి ప్రశంసలు అందుకున్నాడు.శుభ్‌మన్ గిల్, గుజరాత్ టైటాన్స్ ఓపెనింగ్ జోడీ అయిన బీ సాయి సుదర్శన్ నార్తాంప్టన్‌లో ఇంగ్లాండ్ లయన్స్‌తో జరిగే రెండో మ్యాచ్‌కు ముందు ఇండియా 'ఏ' జట్టులో చేరనున్నారు. భారత టెస్ట్ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్, ధ్రువ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్ లాంటి ఆటగాళ్లు మే 30న జరిగే మొదటి మ్యాచ్ కంటే ముందే మే 25న ఇతర భారత 'ఏ' జట్టు సభ్యులతో కలిసి ఇంగ్లాండ్‌కు బయలుదేరే అవకాశాలున్నాయి. ఆదివారం సాయంత్రం అరుణ్ జైట్లీ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్-కోల్‌కతా నైట్ రైడర్స్ మ్యాచ్ ఆడిన తర్వాత మే 26న ఉదయం భారత 'ఏ' జట్టు సభ్యులైన నితీశ్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్, హర్షిత్ రాణా, హర్ష్ దూబే న్యూఢిల్లీ నుంచి ఇంగ్లాండ్‌కు బయలుదేరే అవకాశాలున్నాయి. ఇప్పటికే ఐపీఎల్‌లో కేకేఆర్, ఎస్ఆర్‌హెచ్ ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించిన విషయం తెలిసిందే.

## ముంబై ఇండియన్స్‌కు ఆ బెంగ తీర్చిన అన్‌సంగ్ హీరో నమన్ ధీర్

ముంబై ఇండియన్స్‌కు సుదీర్ఘకాలం ఫినిషర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన విండీస్ వీరుడు కీరన్ పొలార్డ్ నిష్క్రమణ తర్వాత ఆ జట్టుకు లోయరార్డర్‌లో పరిస్థితులకు తగ్గట్టుగా ఆడే బ్యాటర్ లేక తంటాలు పడింది. కానీ ఈ సీజన్‌లో ముంబైకి నమన్ ధీర్ రూపంలో ఆ బెంగ తీరింది. ఈ సీజన్‌లో నమన్.. ముంబై విజయాల్లో 'అన్‌సంగ్ హీరో' అయ్యాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి వికెట్‌ను కాపాడుకోవడంతో పాటు జట్టుకు అవసరమైన సమయంలో దంచికొడుతూ కీలక పరుగులు రాబడుతున్నాడు. బుధవారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. బౌలింగ్‌కు సహకరించిన పిచ్‌పై ముంబై బ్యాటర్లు 18వ ఓవర్ దాకా చేసిన స్కోరు 132/5 మాత్రమే. కానీ అప్పుడే క్రీజులోకి వచ్చిన నమన్.. ముకేశ్ బౌలింగ్‌లో రెండు బౌండరీలు, రెండు భారీ సిక్సర్లతో రెచ్చిపోయాడు. 8 బంతుల్లోనే అతడు చేసిన రన్స్‌తో ముంబై పోరాడగలిగే స్కోరును సాధించింది. నమన్ ఈ సీజన్ ఆరంభంలో లక్నోతో మ్యాచ్ ఆడుతూ 24 బంతుల్లోనే 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 46 రన్స్ చేసి అందరి దృష్టినీ ఆకర్షించాడు. తర్వాత బ్యాటింగ్ ఆర్డర్‌లో కిందికొచ్చి మెరుపులు మెరిపిస్తున్నాడు. హర్యానాలోని అంబాలాలో పుట్టి పెరిగిన నమన్.. పంజాబ్ టీ20 కప్‌లో అదరగొట్టాడు. రెండు సీజన్లలో అతడు 400+ పరుగులు చేసి ముంబై స్కౌట్స్ దృష్టిలో పడ్డాడు. ఇంకేముంది! ముంబై ఈ కుర్రాడికి వేలంలో రూ. 5.25 కోట్ల ధరతో దక్కించుకుని వరుస అవకాశాలిస్తూ ప్రోత్సహిస్తున్నది. జట్టు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయని నమన్.. ఈ సీజన్‌లో ఇప్పటిదాకా 13 మ్యాచ్‌లలో 102 బంతులాడి ఏకంగా 182 సగటుతో 186 పరుగులు చేశాడు. పొలార్డ్ మాదిరిగానే నమన్ కూడా ఆల్‌రౌండర్ అయినప్పటికీ ముంబై ఈ కుర్రాడిని బ్యాటింగ్‌లో ఫినిషర్‌గా వినియోగించుకుంటున్నది.బ్యాటర్‌గానే గాక ఫీల్డింగ్‌లోనూ చురుగ్గా కదులుతూ పరుగులను అడ్డుకోవడమే గాక కీలక క్యాచ్‌లు అందుకుంటున్నాడు.

# చట్టంతోనే సోషల్ మీడియా కట్టడి




తర దేశాలతో పోల్చితే మనదేశంలో సోషల్ మీడియా చట్టాలు బలహీనంగా ఉన్నాయి. సామాజిక మాధ్యమాల పట్ల ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించడం దీనికి ప్రధాన కారణం. ప్రత్యర్థులను దొంగ దెబ్బతీయడానికి స్వార్థపర రాజకీయ నాయకులకు సోషల్ మీడియా ఒక ఆయుధంగా మారింది. విజ్ఞానాన్ని పంచుకోవడానికి, సమాచార చేరవేతకు, ప్రభుత్వమూ ప్రజల మధ్య సంధానానికీ ఎంతో ఉపయోగపడగలిగే సోషల్ మీడియాను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. ఫోటోలను, మాటలను మార్ఫ్ చేస్తూ లేనివి ఉన్నట్లుగా, ఉన్నవి లేనట్లుగా కల్పించడం చేస్తున్నారు. ఫోటోల మార్ఫింగ్, ఫోన్ ట్రాపింగ్‌ల కారణంగా వందల సంఖ్యలో కుటుంబాలు విచ్ఛిన్నం కావడమే గాక అనేకమంది మధ్యంతరంగా జీవితాలను ముగిస్తున్నారు. ఎలక్ట్రానిక్/ కంప్యూటర్ రంగంలో రోజురోజుకీ చోటు చేసుకొంటున్న మార్పులను ప్రజల కంటే ముందు మోసగాళ్ళూ, సంఘ విద్రోహులూ అందిపుచ్చుకుంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం వల్ల అమాయకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాను అసాంఘిక కార్యకలాపాల కోసం వాడుతున్న సంస్థలను, వ్యక్తులను నియంత్రిం చేందుకు ప్రభుత్వ కఠిన వ్యవహార శైలి మాత్రమే సరిపోదు. పటిష్టమైన చట్టాలను కూడా రూపొందించాలి. అమెరికాలో ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌టిసి) పేరిట సోషల్ మీడియాలో వచ్చే మోసపూరిత వ్యాపార ప్రకటనలు, పిల్లలను ఏమార్చే ప్రకటలను నివారించడానికి నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ ఉన్నాయి. సెక్షన్ 230 ప్రకారం సోషల్ మీడియాలో తప్పుడు, మోసపూరిత సమాచారాన్ని చేరవేసేవారిపై కఠిన చర్యలు తీసుకొనే అవకాశం అక్కడ ఉంది. ఇదే చట్టాన్ని సవరించడం ద్వారా ద్వేషపూరిత ప్రసంగాలను, మాటలను ప్రచారం చేయకుండా నిషేధించారు. యూరోప్ దేశాలలో అయితే సమాచారాన్ని దొంగిలించినా, దుర్వినియోగం చేసినా భారీ మొత్తంలో జరిమానాలు విధించే విధంగా చట్టం రూపొందించారు. అసాంఘిక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చకొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతంకాని సమాచారాలను ప్రచారం చేయకుండా ఉండటం కోసం ప్రత్యేకంగా 'డిజిటల్ సర్వీస్ ఆక్ట్'ను రూపొందించారు. అదే విధంగా అభ్యంతరకరమైన మాటలు, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించడానికి వీలుగా 'ఈయు హేట్ స్పీచ్ కోడ్'ను రూపొందించారు. జర్మనీలో అభ్యంతరకరమైన, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించని పక్షంలో పెద్ద మొత్తంలో జరిమానా విధించే విధంగా 'నెట్‌వర్క్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆక్ట్'ను రూపొందించారు. ఆస్ట్రేలియాలో సోషల్ మీడియాను నియంత్రించడానికి 'ఆన్‌లైన్ సేఫ్టీ ఆక్ట్' అమల్లోకి తెచ్చారు. అదేవిధంగా చైనా, సింగపూర్‌లలో కూడా సోషల్ మీడియా నియంత్రణకు పటిష్టమైన చట్టాలు అమలవుతున్నాయి. ఆయా దేశాలలో ఫేస్‌బుక్, ట్విట్టర్, యూట్యూబ్ వంటి సంస్థలన్నీ పైన తెలిపిన చట్టాలకు లోబడే సేవలందిస్తున్నాయి. న దేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న సోషల్ మీడియా చట్టాలు చాలా బలహీనంగా ఉన్నాయి. భారతదేశంలో సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి 2021లో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియటరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ ఒక చట్టం రూపొందించారు. ఈ చట్టం ప్రకారం ఆన్‌లైన్‌లో అసాంఘిక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతం కాని సమాచారాలను నియంత్రించాల్సి ఉంది. అయితే ఇందుకు అవసరమైన నిపుణులను, ఇతర సిబ్బందిని ప్రభుత్వాలు తగినంతగా నియమించలేదు. ఈ కారణంగా సోషల్ మీడియా దారుణంగా దుర్వినియోగం అవుతోంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఓట్ల సంపాదన, అధికారమే పరమావధిగా చేయకూడని ప్రచారమంతా చేస్తున్నారు. సోషల్ మీడియా ఉచితంగా లభించే వేదిక కావడం వల్ల మరింతగా రెచ్చిపోతున్నారు. ఎవరికి వారు ప్రచారం చేసుకొనే సమయంలో తమ గురించి తాము ఎంత గొప్పగా ప్రచారం చేసుకున్నప్పటికీ ఇబ్బంది లేదు, కానీ ఎదుటి వ్యక్తుల వ్యక్తిత్వాన్ని హననం చేసే విధంగా కామెంట్ చేయడం జీవితాలను అతలాకుతలం చేస్తోంది. ఎన్నికలలో విజయం సాధించడానికి కొన్ని సంస్థలు రాజకీయ పార్టీలకు ఇచ్చే సూచనలు నీచంగా ఉంటున్నాయి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి. ఈ మేరకు మేధావులు, సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాలి. ఇదే సమయంలో సోషల్ మీడియా నియంత్రణకు చాలీచాలని స్థానిక పోలీసులతో కాకుండా నైపుణ్యం కలిగినవారితో ప్రత్యేకంగా పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి.

# జ్వరం వచ్చినప్పుడు మటన్ తింటున్నారా..?



జ్వరం వచ్చినప్పుడు ఏం తినాలి, ఏం తినకూడదు అన్నది చాలామందికి సందేహం. మటన్ లాంటి మాంసాహారం తినడం వల్ల లాభాలు, నష్టాలు ఏంటో చాలామందికి తెలియదు. సాధారణంగా జ్వరం వచ్చినప్పుడు తేలికగా జీర్ణమయ్యే ఆహారాలను తీసుకోవడం మంచిది. మటన్ లాంటి మాంసాహారం జీర్ణం కావడానికి కాస్త ఎక్కువ సమయం పడుతుంది. అంతేకాకుండా, జ్వరం వల్ల శరీరం బలహీనంగా ఉన్నప్పుడు మాంసం జీర్ణం కావడం కష్టమవుతుంది. ఇది జీర్ణ సంబంధిత సమస్యలకు దారితీయవచ్చు.కానీ, ఈ విషయంలో ఒక నిర్దిష్ట నియమం లేదు. కొంతమంది వైద్య నిపుణులు జ్వరం తీవ్రత, వ్యక్తి ఆరోగ్య పరిస్థితులు బట్టి మాంసాహారం తీసుకోవడం గురించి వేర్వేరు సలహాలు ఇస్తారు. ప్రయోజనాలు: మటన్‌లో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. జ్వరం వల్ల శరీరం బలహీనపడినప్పుడు, ఈ ప్రోటీన్లు శరీరాన్ని తిరిగి బలోపేతం చేయడానికి సహాయపడతాయి.మటన్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. జ్వరం వల్ల రక్తహీనత వచ్చే అవకాశం ఉంటుంది. ఈ సమయంలో ఐరన్ శరీరానికి చాలా అవసరం.మటన్‌లో విటమిన్ బి12, జింక్ వంటి ఇతర ముఖ్యమైన పోషకాలు కూడా ఉంటాయి. ఇవి శరీర రోగ నిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. "చికెన్: కోడి మాంసాన్ని షాపు నుంచి తెచ్చాక కడగకూడదా? వాష్ చేస్తే ప్రమాదమా? మరి ఎలా వండాలి?" నష్టాలు: జ్వరం వచ్చినప్పుడు జీర్ణ వ్యవస్థ బలహీనంగా ఉంటుంది. మటన్ లాంటి భారీ ఆహారాన్ని జీర్ణించుకోవడం కష్టం కావచ్చు. ఇది జీర్ణ సమస్యలకు దారి తీయవచ్చు.కొంతమందికి మటన్ తినడం వల్ల జ్వరం మరింత పెరగవచ్చు. ఎందుకంటే మటన్ శరీర ఉష్ణోగ్రతను పెంచే గుణం కలిగి ఉంటుంది.మటన్‌లో కొవ్వు శాతం ఎక్కువగా ఉంటుంది. జ్వరం వచ్చినప్పుడు కొవ్వు శాతం ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినడం మంచిది కాదు. ముగింపు: జ్వరం వచ్చినప్పుడు మటన్ తినాలా వద్దా అనే నిర్ణయం వ్యక్తి ఆరోగ్య పరిస్థితులు, జ్వరం తీవ్రత, వైద్యుని సలహా ఆధారంగా తీసుకోవాలి. సాధారణంగా తేలికపాటి ఆహారాలను తీసుకోవడం మంచిది. గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నప్పుడు వైద్యుని సలహా తీసుకోవడం చాలా ముఖ్యం.

# వైన్ తాగితే అందం పెరుగుతుందా? దీనిలో నిజమెంత?

వైన్ అనేది పులియబెట్టిన ద్రాక్ష నుండి తయారు చేయబడిన మద్య పానీయం. దీని తయారీ ప్రక్రియ చాలా సున్నితమైనది . వైన్ తాగితే అందం పెరుగుతుందనేది ఒక సాధారణ నమ్మకం. కానీ ఇది పూర్తిగా నిజం కాదు. వైన్‌లోని కొన్ని పదార్థాలు చర్మానికి మేలు చేయవచ్చు అనేది నిజమే. ఉదాహరణకు, రెడ్ వైన్‌లో ఉండే రెస్వెరాట్రాల్ అనే యాంటీ ఆక్సిడెంట్ చర్మాన్ని వృద్ధాప్యం నుండి కాపాడుతుంది. రెడ్ వైన్, ఆరోగ్యానికి, అందానికి కొన్ని ప్రయోజనాలను అందిస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. వైన్ తాగడం వల్ల అందం పెరుగుతుందని చెప్పడం కంటే, వైన్‌లోని కొన్ని పదార్థాలు చర్మానికి మేలు చేస్తాయి అని చెప్పడం సరైనది. "మందబాబులకు గట్టి షాకిచ్చిన తెలంగాణ ప్రభుత్వం" 1. చర్మం ఆరోగ్యం వైన్‌లో యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించి, దాని మెరుపును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇది కోలాజన్ ఉత్పత్తిని పెంచడంతో చర్మం గట్టి మరియు సజీవంగా కనిపిస్తుంది. రెగ్యులర్‌గా తక్కువ మోతాదులో వైన్ తీసుకోవడం వల్ల వృద్ధాప్య లక్షణాలు ఆలస్యంగా కనిపించవచ్చని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. 2. రక్త ప్రసరణలో మెరుగుదల వైన్ తాగడం వల్ల రక్త ప్రసరణ సజావుగా ఉండి, చర్మానికి సరిపడిన ఆక్సిజన్ అందేలా చేస్తుంది. ఇది సహజంగా చర్మం మెరిసేలా చేస్తుంది. రెడ్ వైన్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు కొన్ని రకాల క్యాన్సర్‌లను నిరోధించడంలో సహాయపడతాయి. 3. గుండె



ఆరోగ్యం రెడ్ వైన్‌లోని పాలీఫెనాల్స్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి రక్తనాళాలను విస్తరింపజేసి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. దీన్ని తక్కువ మోతాదులో తాగడం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడితే, చర్మానికి కూడా మేలు జరుగుతుంది. ఇది హార్మోన్ల సమతుల్యతను కూడా ప్రభావితం చేయవచ్చు.


# ప్రొజెన్ ఫుడ్స్ అధికంగా తింటున్నారా? క్యాన్సర్, గుండె పోటు సమస్యలను కొని తెచ్చుకున్నట్లే?

ప్రొజెన్ ఫుడ్స్ (ఈతీనీళివని ఈనీనీటబ) అనేవి నేటి శ్రామిక జీవితంలో సౌలభ్యంగా తినదగిన ఆహారంగా మారాయి. ఇవి తక్కువ సమయం తీసుకొని సులభంగా తయారవుతాయి. కాబట్టి అందరి జీవితాలలో సాధారణంగా మారాయి. అయితే, ప్రొజెన్ ఫుడ్స్ ఎక్కువగా తినడం అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. ప్రాసెస్ చేయబడిన విధానం, రసాయనాలు, సింథటిక్ పదార్థాల వల్ల వీటి ప్రభావం శరీరానికి దీర్ఘకాలికంగా హానికరంగా ఉంటుంది. 1. అధిక సోడియం ప్రొజెన్ ఫుడ్స్‌ను నిల్వ చేసేందుకు అధిక ఉప్పు (సోడియం)ను ఉపయోగిస్తారు. ఈ అధిక సోడియం కారణంగా రక్తపోటు (బీపీ) పెరగడం, గుండె సంబంధిత సమస్యలు రావడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. దీర్ఘకాలికంగా వీటిని తరచూ తినడం గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. " వాము ఇచ్చే అద్భుత ప్రయోజనాలు తెలిస్తే వామ్మో అనాల్సిందే!" 2. జీర్ణ సంబంధిత సమస్యలు ప్రొజెన్ ఫుడ్స్‌లో రసాయన పదార్థాలు, ప్రిజర్వేటివ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థ మీద ప్రతికూల ప్రభావం చూపించవచ్చు. ఫైబర్ లేకపోవడం వల్ల అజీర్ణం, జీర్ణాశయ సమస్యలు కలుగుతాయి. 3. కొలెస్ట్రాల్ పెరుగుదల ప్రొజెన్ ఫుడ్స్‌లో అధిక కొవ్వు , ప్రాసెస్ చేసిన నూనెలు ఉపయోగిస్తారు. ఇవి మంచికొలెస్ట్రాల్ (ఊఆఒ) తగ్గించి, చెడు కొలెస్ట్రాల్‌స్థాయిని పెంచుతాయి. దీని వల్ల గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. 4. బరువు పెరగడం ప్రొజెన్ ఫుడ్స్‌లో అధిక క్యాలరీలు, చక్కెర, ప్రాసెస్ చేసిన కార్బోహైడ్రేట్స్ ఉంటాయి. ఇవి క్రమంగా బరువు పెరగడానికి దారితీస్తాయి. ఫాస్ట్ ఫుడ్స్ తరహాలో ఉన్న ఈ ఆహారం తరచూ తింటే ఒబేసిటీ రిస్క్ ఎక్కువగా ఉంటుంది. "సీతాఫలాలు వీళ్ళు అసలే తినొద్దు.. డేంజర్!" 5. డయాబెటిస్ ప్రమాదం ప్రొజెన్ ఫుడ్స్‌లో అధికంగా చక్కెరను ఉపయోగిస్తారు. ఇవి రక్తంలోని గ్లూకోజ్ స్థాయిని పెంచడం ద్వారా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి. ప్రొజెన్ ఫుడ్స్ తయారీ ప్రక్రియలో పోషకాలు దెబ్బతింటాయి. విటమిన్లు, ఖనిజాలు వంటి పౌష్టిక పదార్థాలు తగ్గిపోతాయి. దీని వల్ల శరీరం అవసరమైన పౌష్టికతను పొందలేకపోవడం అనారోగ్యానికి దారితీస్తుంది. 7. క్యాన్సర్ ముప్పు ప్రొజెన్ ఫుడ్స్‌లో ఉపయోగించే కొన్ని ప్రిజర్వేటివ్స్ (జీవపు కలపులు, సోడియం నైట్రేట్ వంటి రసాయనాలు) దీర్ఘకాలంలో క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. ముఖ్యంగా ప్రాసెస్ చేసిన మాంసం కలిగిన ఫుడ్స్ విషయంలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. 8. హార్మోన్ల అసమతుల్యత ప్రొజెన్ ఫుడ్స్‌లో ఉపయోగించే కొన్నిరకాల రసాయనాలు, ఆర్టిఫిషియల్ ఫ్లేవర్స్ హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తాయి. ఇది ముఖ్యంగా పెరుగుతున్న పిల్లల శరీరాభివృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. "అర్ధరాత్రి వరకు మేల్కొంటున్నారా? నిద్ర తగ్గితే ఎంత డేంజరో తెలుసా?" ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు గృహంలో తయారుచేసిన తాజా ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. తక్కువ ప్రాసెస్ చేసిన ఆహారం ఎంపిక చేసుకోవాలి. ప్రొజెన్ ఫుడ్స్ కొనుగోలు చేసేముందు వాటి పోషక సమాచారం చదవడం అలవాటు చేసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తేలికపాటి ధాన్యాలు వంటి ఆరోగ్యకర ఆహారాన్ని మీ ఆహారంలో చేర్చుకోవాలి. ప్రొజెన్ ఫుడ్స్ అందుబాటులో సులభమైనవి అయినప్పటికీ, ఎక్కువగా తినడం ఆరోగ్యంపై దుష్ప్రభావాలు చూపిస్తుంది. దీన్ని పరిమితంగా తీసుకోవడం, పౌష్టికమైన ఆహారం కోసం కృషి చేయడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.




# ఉదయాన్నే గోండు కటిరా నీటిని తాగితే మీలో ఆ శక్తికి తిరుగుండదు!!

గోండు కటిరా ఒక సహజమైన పదార్థం, ఇది చెట్ల నుండి వచ్చే ఔషధ రసాయనంగా ప్రసిద్ధి చెందింది. ఇది ముఖ్యంగా వేడి వాతావరణంలో శరీరానికి ఉపశమనం కలిగించడంలో, శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది. గోండు కటిరా నీటిని ప్రతిరోజూ తాగడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. శరీరాన్ని చల్లబరచడం, డిటాక్స్ చేయడం, జీర్ణశక్తి పెంచడం వంటి ప్రయోజనాలతో ఇది ఒక సహజమైన ఆరోగ్యవర్ధక పానీయంగా నిలుస్తుంది. 1. శరీర ఉష్ణోగ్రతను నియంత్రణ గోండు కటిరా శరీరాన్ని చల్లబరచే గుణాలను కలిగి ఉంటుంది. వేసవికాలంలో దీన్ని తాగడం ద్వారా ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, గాలి వేడి నుంచి రక్షణ పొందవచ్చు. ఇది శరీరంలోని వేడి తగ్గించడానికి సహాయపడుతుంది.గోండు కటిరాలో శక్తినిచ్చే సమ్మేళనాలు ఉన్నాయి. ఇది శరీరాన్ని రీహైడ్రేట్ చేయడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా వ్యాయామం తర్వాత లేదా వేడి వాతావరణంలో శక్తిని తిరిగి పొందడానికి ఇది సహకరిస్తుంది. "శరీరంలో యూరిక్ యాసిడ్ పెంచే కూరగాయలు.. ఎక్కువ తిన్నారో..?" 2. జీర్ణశక్తి మెరుగుదల గోండు కటిరా నీటిని తాగడం జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఇది అజీర్ణం, గ్యాస్, మరియు చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ప్రొబయోటిక్ లక్షణాలతో కూడి ఉండడం వల్ల జీర్ణం సాఫీగా జరిగేలా చేస్తుంది. గోండు కటిరాలో ఉన్న ఫైబర్ మలబద్ధకాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. కడుపు సమస్యలతో బాధపడుతున్న వారు దీన్ని సహజమైన చిట్కాగా ఉపయోగించవచ్చు. 3. మధుమేహ నియంత్రణ గోండు కటిరాలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారు పరిమిత మోతాదులో దీనిని తీసుకోవడం వల్ల ప్రయోజనాలు పొందగలరు. గోండు కటిరా సహజ ఔషధ గుణాల వల్ల ఒత్తిడిని తగ్గించి, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. ఇది ప్రశాంతమైన నిద్రకు సహాయపడుతుంది. 4 . ఎముకల ఆరోగ్యం గోండు కటిరాలో కాల్షియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇది ఎముకల దృఢత్వాన్ని మెరుగుపరచడంలో, ఎముక సంబంధిత వ్యాధులను నివారించడంలో ఉపయోగపడుతుంది. "బిర్యానీ అధికంగా తింటున్నారా? అయితే కొలెస్ట్రాల్ కొండలా పెరిగిపోవడం ఖాయం..!!" 5 . చర్మ ఆరోగ్యం గోండు కటిరా నీటిని తాగడం వల్ల చర్మ సౌందర్యం మెరుగుపడుతుంది.. ఇది చర్మం మృదువుగా ,సురక్షితంగా ఉండేందుకు దోహదపడుతుంది. గోండు కటిరా నీటిని తాగడం ద్వారా శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపించడం సులభం. ఇది సహజమైన డిటాక్సిఫైయింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. 6. బరువు తగ్గడం గోండు కటిరాలో కొవ్వు కంటెంట్ తక్కువగా ఉంటుంది, ఇది బరువు తగ్గడం కోసం ప్రయత్నించే వారికి అనువైనది. ఇది ఆకలి నియంత్రణలో కూడా సహాయపడుతుంది. ఎలా ఉపయోగించాలి? ఒక గ్లాసు నీటిలో కొన్ని గోండు కటిరా ముక్కలను రాత్రంతా నానబెట్టండి. ఉదయాన్నే మిక్స్ చేసి దానిలో నిమ్మరసం, తేనె కలిపి తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి.




# నయన్ అప్పుడే మరో అవకాశం..?

కోలీవుడ్ స్టార్ హీరోయిన్ నయనతార ఈమధ్య కాస్త ఫాం కోల్పోయినట్టు అనిపించినా మళ్లీ తిరిగి వరుస ఛాన్స్ లు అందుకుంటుంది. తమిళ్ లోనే కాదు తెలుగులో కూడా నయన్ తిరిగి అవకాశాలు అందుకుంటుంది. మెగాస్టార్ చిరంజీవి అనిల్ రావిపూడి కాంబినేషన్ సినిమాలో నయనతార హీరోయిన్ గా లాక్ అయ్యింది. ఆ సినిమా ఓకే అవ్వడమే ఆలస్యం నయనతారకి తెలుగులో మళ్లీ వరుస ఛాన్స్ లు వస్తున్నట్టు తెలుస్తుంది. మెగా 157 ఆఫర్ అందుకున్న అమ్మడు ఆ సినిమా లో ఆన్ బోర్డు అని అనౌన్స్ చేయడమే ఆలస్యం మరో ఆఫర్ కూడా అమ్మడికి వచ్చినట్టు తెలుస్తుంది. ఒక క్రేజీ స్టార్ హీరో సినిమాలో నయనతార ని హీరోయిన్ గా తీసుకోవాలని అనుకుంటున్నట్టు తెలుస్తుంది. నయనతార కూడా ఆ మేకర్స్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తుంది. ఐతే ఆ ప్రాజెక్ట్ ఏంటి దాని వివరాలు మాత్రం బయటకు రాలేదు. తమిళ్ లో స్టార్ గా కొనసాగుతున్న టైం లో కూడా తెలుగు ఆఫర్లను కాదనకుండా చేస్తూ వచ్చింది నయనతార. మన స్టార్స్ అయిన ప్రభాస్, ఎన్ టీ ఆర్ లతో కలిసి పనిచేసిన నయనతార సీనియర్ స్టార్స్ చిరంజీవి బాలకృష్ణ వెంకటేష్ నాగార్జునలతో కలిసి నటించింది. ఐతే కొన్నాళ్లుగా తెలుగు సినిమాలకు దూరంగా ఉన్న ఈ అమ్మడు మళ్లీ చిరు సినిమాతో రీ ఎంట్రీ ఇస్తుంది. ఐతే చిరు సినిమా ఇలా సైన్ చేసిందో లేదో మరో అవకాశం కూడా అమ్మడి తలుపు తట్టిందని తెలుస్తుంది. డేంజర్‌లో స్టార్ హీరో! నయనతార మెగా సినిమాతో పాటు చేయనున్న ఆ నెక్స్ట్ సినిమా ఏది ఆ ఛాన్స్ ఎవరు అందుకుంటున్నారు అన్నది తెలియాలి ఉంది. ఐతే ఓ పక్క కోలీవుడ్ లో కూడా తన ఫాం ఏమాత్రం తగ్గకుండా కొనసాగిస్తుంది నయనతార. లేడీ సూపర్ స్టార్ ట్యాగ్ లైన్ కి న్యాయం చేస్తూ నయన్ చేస్తున్న సినిమాలు వాటి ఫలితాలు ఆమె



ఫ్యాన్స్ ని సూపర్ సాటిస్ఫై చేస్తున్నాయి. మరి నయన్ దూకుడు చూస్తుంటే మళ్లీ తెలుగు తమిళ్ లో అదరగొట్టేందుకు సిద్ధమవుతుందనిపిస్తుంది. నయన్ తమిళ్ లో కూడా రెండు సినిమాలు చేస్తుంది. వాటితో కూడా మరోసారి తన స్టామినా చూపించాలని ఫిక్స్ అయ్యింది. ఐతే నయన్ తెలుగు రీ ఎంట్రీ ఆమె ఫ్యాన్స్ కి సూపర్ జోష్ అందిస్తుంది.




# కవర్ పేజ్‌పై శ్రీలీల కవ్వింపులు

తెలుగు సినిమా ఇండస్ట్రీలో 'పెళ్లి సందడి' సినిమాతో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ శ్రీలీల. తెలుగు మూలాలు ఉన్న తెలుగు అమ్మాయి కావడంతో శ్రీలీలకు టాలీవుడ్‌లో పెద్ద సినిమాల్లో నటించే అవకాశాలు రాకపోవచ్చు అని అంతా అనుకున్నారు. కానీ శ్రీలీల తెలుగు అమ్మాయి అయినప్పటికీ పుట్టి పెరిగింది ఎక్కువ శాతం బయట రాష్ట్రాల్లో కనుక లక్కీగా ఆమెకు తెలుగు అమ్మాయి అనే ముద్ర పడలేదు. దాంతో టాలీవుడ్‌లో టాప్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కుతున్నాయి. గత ఏడాది ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా నిరాశ పరచినా శ్రీలీలకు క్రేజ్ పెరిగింది. ధమాకా విజయంతో శ్రీలీల చాలా సినిమా ఆఫర్లు సొంతం చేసుకుంది. టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో ఏకంగా అర డజను సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. ఇప్పటికి ఇప్పుడు కూడా శ్రీలీల చేతిలో ఏకంగా మూడు నాలుగు సినిమాలు ఉన్నాయి. ఇటీవల కోలీవుడ్ నుంచి కూడా ఆఫర్‌ను సొంతం చేసుకుంది. సినిమాలతో చాలా బిజీగా ఉండే శ్రీలీల మోడలింగ్ పై ఆసక్తితో ఫోటో షూట్స్‌తో సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్‌కి ఫుల్ కిక్ ఇస్తూ ఉంటుంది. తాజాగా ప్రముఖ మ్యాగజైన్ ఎల్లి కవర్ పేజ్ పై ఎక్కింది. ఎల్లి మే 2025 ఎడిషన్ కవర్ పేజీ పై శ్రీలీల చాలా అందంగా కనిపిస్తుంది. కవర్ కి అందం తెచ్చిందని, ఎంతో మంది హీరోయిన్స్ కవర్ ఫోజ్‌లు ఇచ్చినా శ్రీలీల ఫోటోలు చాలా స్పెషల్ అన్నట్లుగా టాక్ వినిపిస్తుంది.ఎల్లో డ్రెస్‌లో కవ్వించే విధంగా చూస్తూ సింపుల్ అండ్ స్వీట్ మేకోవర్‌తో భలే ఉంది అంటూ శ్రీలీల కవర్ స్టిల్‌ను ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. అందమైన శ్రీలీల ఈ కవర్ ఫోటోలో మరింత అందంగా కనిపిస్తోంది అంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. డాక్టర్ చదివిన శ్రీలీల తల్లి బెంగళూరులో గైనకాలజిస్ట్ అనే విషయం తెల్సిందే. తల్లి ఆదర్శంగా శ్రీలీల డాక్టర్ కావాలని అనుకుంది. కానీ అనూహ్యంగా సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కించుకున్నప్పటికీ తన వైద్య విద్యను మధ్యలో వదిలి వేయకుండా పూర్తి చేసింది. హీరోయిన్‌గా బిజీగా ఉన్న సమయంలోనే శ్రీలీల ఎంబీబీఎస్ పరీక్షలు పూర్తి చేసింది. పుష్ప 2 సినిమాలో శ్రీలీల చేసిన ఐటెం సాంగ్ పాన్ ఇండియా రేంజ్‌లో సూపర్ హిట్ అయింది. కిస్సిక్ అంటూ సాగే శ్రీలీల ఐటెం సాంగ్‌కి మంచి స్పందన దక్కింది. ప్రస్తుతం ఈమె తమిళ్‌లో చేస్తున్న పరాశక్తిపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఆ




సినిమాలో శివ కార్తికేయన్‌కి జోడీగా నటిస్తున్న విషయం తెల్సిందే. హిందీలో హౌస్ ఫుల్ 5 లో కీలక పాత్రలో కనిపించబోతుంది. పుష్ప 2 సినిమాలో ఐటెం సాంగ్ చేసి సూపర్ హిట్ అయిన కారణంగానే శ్రీలీల ఒక్కసారిగా టాప్ స్టార్‌గా, పాన్ ఇండియా స్టార్‌గా మారి వరుసగా పెద్ద సినిమాల్లో, ఇతర భాషల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంటూ ఉంది. తెలుగులో ఈమె త్వరలో మాస్ జాతర సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది.






# తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా 'థాంక్యూ డియర్' ఫస్ట్ లుక్ లాంచ్!




టాలీవుడ్‌లో యువ కథానాయకుడు ధనుష్ రఘుముద్రి నటించిన 'థాంక్ యూ డియర్' చిత్రం ఫస్ట్ లుక్ లాంచ్ ఘనంగా జరిగింది. ప్రముఖ సీనియర్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా ఈ ఫస్ట్ లుక్ విడుదలైంది. ఫస్ట్ లుక్‌ను చూసిన తమ్మారెడ్డి, చిత్ర బృందాన్ని ప్రశంసిస్తూ, ఈ సినిమా ధనుష్‌కు మంచి గుర్తింపు తెస్తుందని, యువ బృందానికి ఆశీస్సులు అందజేస్తూ, సినిమా ఘన విజయం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా హీరో ధనుష్ మాట్లాడుతూ, 'థాంక్ యూ డియర్' తన రెండో చిత్రమని, తమ్మారెడ్డి లాంటి సీనియర్ ప్రొడ్యూసర్ తమ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సినిమా తన కెరీర్‌లో కీలకమైనదని, ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్మాత పప్పు బాలాజీ రెడ్డి మాట్లాడుతూ, ఈ చిత్రం ధనుష్‌కు గొప్ప పేరు తెస్తుందని, తమ్మారెడ్డి లాంటి ప్రముఖులు ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడం తమకు ప్రోత్సాహకరంగా ఉందని అన్నారు. సినిమా ప్రేక్షకులను ఆకర్షిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. లైన్ నిర్మాత పునీత్ రెడ్డి మాట్లాడుతూ, తమ్మారెడ్డి భరద్వాజ లాంటి సినీ పెద్ద ఈ ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడం సంతోషకరమని, సినిమాను ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించామని తెలిపారు. ఈ చిత్రం యువతని కచ్చితంగా ఆకట్టుకొని విజయవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నటి నటులు – హెబా పటేల్ , ధనుష్ రఘుముద్రి , రేఖ నిరోషా, వీర శంకర్ , నాగ మహేష్ , రవి ప్రకాష్ , ఛత్రపతి శేఖర్ , బలగం సుజాత , సంక్రాంతి ఫేమ్ – శ్రీనివాస్ నాయుడుబ్యానర్ : మహా లక్ష్మి ప్రొడక్షన్స్ ప్రొడ్యూసర్ : పప్పు బాలాజీ రెడ్డి రైటర్ ఓ డైరెక్టర్ – తోట శ్రీకాంత్ కుమార్ ఎడిటర్ : రాఘవేంద్ర పెబ్బేటి మ్యూజిక్ – సుభాష్ ఆనంద్ డి ఓ పి : పి ఎల్ కె రెడ్డి లైన్ ప్రొడ్యూసర్ – బలిజ పునీత్ రాయల్ కో ప్రొడ్యూసర్ – పి బి వి వి సత్య నారాయణ కస్టమ్ డిజినర్ – భావన పోలిపల్లి పి ఆర్ ఓ – మధు వి ఆర్ డిజిటల్ – డిజిటల్ దుకాణం

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**